వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 21, ఫిబ్రవరి 2026 | 16 పేజీలు



నీరు నిలిపివేయడం

# దుర్మార్గ పాలనకు నిదర్శనం



2లో

# ఏసీబీకి చిక్కిన కోర్టు ఉద్యోగులు..

- కోర్టు తీర్పు ఉత్తర్వుల కోసం రైతు నుంచి రూ.20 వేలు డిమాండ్
- రైతు నుంచి రూ.5 వేలు లంచం తీసుకొని పట్టుబడ్డ వైనం



2లో

జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి **20**: కోర్టు తీర్పు ఉత్తర్వుల కోసం రైతు నుంచి లంచం తీసుకొని ముగ్గురు కోర్టు ఉద్యోగులు ఏసీబీకి పట్టుబడిన ఘటన శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో చోటుచేసుకుంది. ఏసీబీ డీఎస్పీ సాంబయ్య వెల్లడించిన వివరాల ప్రకారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ఘనపురంకు చెందిన గోపాలరావుకు గణపురం మండలంలోని కర్కపల్లి శివారులో **14.02** ఎకరాల వ్యవసాయ భూమి కలదు. ఈ భూమి పక్కన ఉన్న వ్యక్తితో సదరు వ్యక్తికి వివాదం చెలరేగడంతో ఆ వివాదం కాస్త **1984**లో కోర్టుకు చేరింది అప్పటినుండి వివిధ కోర్టులో ట్రయాలలో ఉన్న ఈ కేసు **2025** సెప్టెంబర్ నెలలో సదరు వ్యక్తికి అనుకూలంగా తీర్పునిస్తూ జిల్లా కోర్టు ఉత్తర్వులు వెలువరించింది.

వార్తకు స్పందన

## నమ్మించి మోసం చేసిన వివాహితుడిపై ఫోక్సో కేసు నమోదు : ఎస్సై తిరుపతి

2లో

ఏరులై పారుతున్న

# కల్తీ మద్యం..?

కోల్‌బెల్ట్ ప్రాంతంలో సిండికేట్ మోసం



భూపాలపల్లి కోల్‌బెల్ట్ ప్రాంతంలో కల్తీ మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. కోల్‌బెల్ట్ ప్రాంతంలో నివసించే సింగరేణి కార్మికులు, మద్యం ప్రియుల అమాయకత్వంను ఆసరా చేసుకొని మద్యం సిండికేట్ వ్యాపారులు ప్రతి రోజు మద్యంను కల్తీ చేసి విక్రయాలు చేస్తున్నారు.

2లో

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

# చేనేత..కన్నీళ్ల కలబోత

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో : చేనేత మగ్గం చప్పుళ్లు ఇప్పుడు నేతన్నల కన్నీటి స్వరాలుగా మారుతున్నాయి. ఎన్నో ఆశలతో ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూస్తున్న చేనేత కార్మికులకు మాఫీ నిధులు పూర్తిస్థాయిలో అందకపోవడం, నేతన్న పొదుపు పథకం నిలిచిపోవడం, వితంతు పెన్షన్లు సంవత్సరాలుగా రాకపోవడం వారి జీవనోపాధిని సంక్షోభంలోకి నెట్టింది. అరిగిన కాళ్లు, అలసిన చేతులతో జీవన పోరాటం సాగిస్తున్న నేతన్నలకు భవిష్యత్తు అంధకారంగా కనిపిస్తోంది. ఏళ్ల తరబడి నిలిచిన వితంతు పెన్షన్లు చేనేత కార్మికులు మరణించిన తరువాత వారి కుటుంబాలకు అందాల్సిన వితంతు పెన్షన్లు సంవత్సరాలుగా నిలిచిపోయినట్లు బాధిత కుటుంబాలు వాపోతున్నాయి. కుటుంబానికి ప్రధాన ఆధారం కోల్పోయిన మహిళలు పెన్షన్ కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా, ఇప్పటికీ ఫలితం లేకపోవడం తీవ్ర ఆవేదన కలిగిస్తోంది. దీంతో అనేక కుటుంబాలు అప్పుల బారిన పడి, జీవనోపాధి కోసం కూలీ పనులకు వెళ్తున్నాయి.

- ఎదురుచూపులకు ఏళ్లు.. అరిగిన కాళ్లు
- అందని చేనేత మాఫీ నిధులు.. ధీమా ఇవ్వని బీమా
- మున్సిపాలిటీలకే పరిమితమైన మాఫీ నిధులు
- పది నెలలుగా ఆగిన నేతన్న పొదుపు పథకం నిధులు
- మార్కెట్లోకి నకిలీ చీరలు..
- ఆదరణ కోల్పోతున్న చేనేత సంఘాలు
- తొలగని చేనేత కార్మికుల కన్నీళ్లు
- మాఫీ లేదు.. పొదుపు లేదు.. పెన్షన్ లేదు..
- నేతన్న జీవితాలు అస్తవ్యస్తం

2లో



# ఏసీబీకి చిక్కిన కోర్టు ఉద్యోగులు..

### కోర్టు తీర్పు ఉత్తర్వుల కోసం రైతు నుంచి రూ.20 వేలు డిమాండ్

### రైతు నుంచి రూ.5 వేలు లంచం తీసుకొని పట్టుబడ్డ వైనం

**జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 20:** కోర్టు తీర్పు ఉత్తర్వుల కోసం రైతు నుంచి లంచం తీసుకొని ముగ్గురు కోర్టు ఉద్యోగులు ఏసీబీకి పట్టుబడిన ఘటన శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో చోటుచేసుకుంది. ఏసీబీ డీఎస్పీ సాంబయ్య వెల్లడించిన వివరాల ప్రకారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ఘనపురంకు చెందిన గోపాలరావుకు గణపురం మండలంలోని కర్కపల్లి శివారులో 14.02 ఎకరాల వ్యవసాయ భూమి కలదు. ఈ భూమి పక్కన ఉన్న వ్యక్తితో సదరు వ్యక్తికి వివాదం చెలరేగడంతో ఆ వివాదం కాస్త 1984లో కోర్టుకు చేరింది అప్పటినుండి వివిధ కోర్టులో ట్రయాలలో ఉన్న ఈ కేసు 2025 సెప్టెంబర్ నెలలో సదరు వ్యక్తికి అనుకూలంగా తీర్పునిస్తూ జిల్లా కోర్టు ఉత్తర్వులు వెలువరించింది. కోర్టు ఉత్తర్వుల కాపీని పొందేందుకు 2026 ఫిబ్రవరి 10వ తేదీన గోపాలరావు చాలన్ కట్టడం జరిగింది. కోర్టు ఉత్తర్వుల కాపీ ఇచ్చేందుకు ఇన్చార్జి ఏవో స్టెనోగ్రాఫర్ పాలకుర్తి సాయి చరణ్ రూ. 20 వేలు డిమాండ్ చేయగా సదరు రైతు రూ.5 వేలకు ఒప్పందం చేసుకోవడం జరిగింది. లంచం ఇవ్వడం ఇష్టం లేని రైతు ఏసీబీ అధికారులను ఆశ్రయించడం జరిగింది. ఏసీబీ అధికారుల ప్లాన్ ప్రకారం శుక్రవారం రోజున రూ.5వేలు లంచంగా ఇచ్చి కోర్టు ఉత్తర్వుల కాపీని తీసుకునేందుకు ఇన్చార్జి ఏవో సాయి చరణ్ ను కలవగా ఆయన సర్టిఫైడ్ కాపీ సెక్షన్ ఉద్యోగులు రజిత, సునితలను కలవమని సూచించాడు. సాయి చరణ్ సూచన మేరకు సదరు ఉద్యోగులను కలిసిన రైతు వారికి 5వేలు అందించి సర్టిఫైడ్ కాపీని తీసుకున్నాడు. వెంటనే రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు సునీత ,రజిత లతోపాటు స్థానోగ్రాఫర్ సాయి చరణ్ ను కూడా అదుపులోకి తీసుకొని వారి



నుంచి రూ.5 వేలు రికవరీ చేయడం జరిగింది. అదుపులోకి తీసుకున్న ముగ్గురు కోర్టు ఉద్యోగులను రేపు ఏసీబీ కోర్టులో హాజరు పచ్చళ్ళు ఉన్నట్లు ఏసీబీ డీఎస్పీ సాంబయ్య తెలిపారు. ఏసీబీ దాడుల్లో సిఐలు ఎస్ .రాజు, ఎల్. రాజు, ప్రభాకర్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

### పెళ్లి కోసం ముస్తాబై ఏసీబీకి చిక్కారు...!

శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టులో ఏసీబీకి పట్టుబడ్డ ఉద్యోగుల విషయంలో చిత్రమైన సంఘటన బహిర్గతమైంది. కోర్టులో పనిచేసే ఉద్యోగి పెళ్లి కోసం హాజరయ్యేందుకు రెడీ అయిన సదరు ఉద్యోగులు లంచం తీసుకొని పెళ్లికి హాజరైనందుకు నిర్ణయించుకున్నారు. అనుకున్నట్టుగానే రైతు నుంచి లంచం ఇంకా రూపాయలు ఐదువేలు అందగానే పెళ్లికి బయలు దేరేందుకు సిద్ధమైపోయారు. అంతలోనే కథలోకి ప్రవేశించిన ఏసీబీ అధికారులు ఉద్యోగులను అరెస్టు చేసి కోర్టుకు తరలించడం కొస మెరుపు.

# చేనేత.. కన్నీళ్ల కలబోత

### ఎదురుచూపులకు ఏళ్లు.. అరిగిన కాళ్లు

### అందని చేనేత మాఫీ నిధులు.. ధీమా ఇవ్వని బీమా

### మున్సిపాలిటీలకే పరిమితమైన మాఫీ నిధులు

### పది నెలలుగా ఆగిన నేతన్న పొదుపు పథకం నిధులు

### మార్కెట్లోకి నకిలీ చీరలు.. ఆదరణ కోల్పోతున్న చేనేత సంఘాలు

### తొలగని చేనేత కార్మికుల కన్నీళ్లు

### మాఫీ లేదు.. పొదుపు లేదు.. పెన్షన్ లేదు..

### నేతన్న జీవితాలు అస్తవ్యస్తం

**ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో :** చేనేత మగ్గం చప్పుళ్లు ఇప్పుడు నేతన్నల కన్నీటి స్వరాలుగా మారుతున్నాయి. ఎన్నో ఆశలతో ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూస్తున్న చేనేత కార్మికులకు మాఫీ నిధులు పూర్తిస్థాయిలో అందకపోవడం, నేతన్న పొదుపు పథకం నిలిచిపోవడం, వితంతు పెన్షన్లు సంవత్సరాలుగా రాకపోవడం వారి జీవనోపాధిని సంక్షోభంలోకి నెట్టింది. అరిగిన కాళ్లు, అలసిన చేతులతో జీవన పోరాటం సాగిస్తున్న నేతన్నలకు భవిష్యత్తు అంధకారంగా కనిపిస్తోంది. ఏళ్ల తరబడి నిలిచిన వితంతు పెన్షన్లు చేనేత కార్మికులు మరణించిన తరువాత వారి కుటుంబాలకు అందాల్సిన వితంతు పెన్షన్లు సంవత్సరాలుగా నిలిచిపోయినట్లు బాధిత కుటుంబాలు వాపోతున్నాయి. కుటుంబానికి ప్రధాన ఆధారం కోల్పోయిన మహిళలు పెన్షన్ కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా, ఇప్పటికీ ఫలితం లేకపోవడం తీవ్ర ఆవేదన కలిగిస్తోంది. దీంతో అనేక కుటుంబాలు అప్పుల బారిన పడి, జీవనోపాధి కోసం కూలీ పనులకు వెళ్తున్నాయి.

### మున్సిపాలిటీలకే పరిమితమైన చేనేత మాఫీ...

ప్రభుత్వం ప్రకటించిన చేనేత రుణ మాఫీ పథకం అమలులో తీవ్ర అసమానతలు కనిపిస్తున్నాయి. మున్సిపాలిటీ పరిధిలో ఉన్న నేతన్నలకు మాత్రమే మాఫీ వర్తిస్తుండగా, గ్రామీణ ప్రాంతాల్లోని చేనేత కార్మికులు ఈ పథకం నుంచి దూరమవుతున్నారు. దీంతో గ్రామాల్లోని నేతన్నలు తీవ్ర నిరాశలో ఉన్నారు. నేతన్న పొదుపు పథక కింద వేల మంది మంది చేనేత కార్మికులు జిల్లాలో నమోదయ్యారు .ఈ పథకాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గత సంవత్సరం ఏప్రిల్ లో కార్మికుల సంక్షేమానికి శ్రీకారం చుట్టింది.

### పది నెలలుగా నిలిచిపోయిన నేతన్న పొదుపు పథకం...

చేనేత కార్మికుల భవిష్యత్తు భద్రత కోసం అమలు చేస్తున్న నేతన్న పొదుపు పథకం నిధులు పది నెలలుగా విడుదల కాకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ పథకం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడే నిధులు అందకపోవడం వారి ఆర్థిక పరిస్థితిని మరింత దెబ్బతీస్తోంది.

### బీమా ఉన్నా భరోసా లేదు...

చేనేత కార్మికుల కోసం అమలు చేస్తున్న బీమా పథకాలు కూడా సరైన భరోసా ఇవ్వడం లేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదాలు, అనారోగ్య సమయంలో బీమా సాయం ఆలస్యంగా అందడం లేదా పూర్తిగా అందకపోవడం వల్ల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. దీంతో జిల్లాలో బీమా పథకం ఉండి ప్రయోజనం పొందలేని పరిస్థితి నెలకొన్నది. ఆగస్టు 4 ,2024న చేనేత కార్మికులకు బీమా పరిహారం పొందడానికి వయసు సడలింపు నిబంధనను తొలగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

### మార్కెట్లో నకిలీ చీరల విజృంభణ...

చేనేత రంగానికి నకిలీ చీరలు పెద్ద ముప్పుగా మారాయి. మెషీన్‌తో తయారు చేసిన చీరలను చేనేత పేరుతో విక్రయించడం వల్ల అసలు నేతన్నల ఉత్పత్తులకు డిమాండ్ తగ్గుతోంది. దీంతో చేనేత సంఘాలు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటూ, నిలదొక్కుకునే పరిస్థితి లేకుండా పోతున్నాయి.

### ఆదరణ కోల్పోతున్న చేనేత సంఘాలు...

ఒకప్పుడు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచిన చేనేత సంఘాలు ఇప్పుడు మూతపడే పరిస్థితికి చేరుకున్నాయి. ఆర్డర్లు తగ్గిపోవడం, నిధులు అందకపోవడం, మార్కెట్ సమస్యలు వంటి కారణాలతో వేలాది కుటుంబాలు ఉపాధి కోల్పోయే ప్రమాదంలో ఉన్నాయి.



# ఈనెల 22న ర్యాలీలో ఐఎన్‌టియుసి శ్రేణులు పాల్గొనాలి

### భూపాలపల్లి, ఫిబ్రవరి20, ప్రభాతవార్త

భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఈనెల 22న నిర్వహించే ర్యాలీలో ఐఎన్‌టియుసి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరు కావాలని బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ బేతెల్లి మదుకర్‌రెడ్డి కోరారు. భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ బుర్ర కోంరయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ పదవి బాధ్యతలు చేపడుతున్న క్రమంలో ఈనెల 22న ఉదయం 10 గంటలకు పట్టణంలోని హనుమాన్ టెంపుల్ నుండి మున్సిపల్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ ర్యాలీలో కాంగ్రేస్ పార్టీతో పాటు ఐఎన్‌టియుసి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. అదే విధంగా సాయంత్రం 6 గంటలకు ఐఎన్‌టియుసి కార్యాలయంలో చైర్మన్, వైస్ చైర్మన్‌లకు సన్మానం చేయటం జరుగుతుందని వెల్లడించారు.



## నీరు నిలిపివేయడం

# దుర్మార్గ పాలనుకు నిదర్శనం

### కాలనీ వాసులకు అండగా మానవ హక్కుల కమిషన్

### పేదల పైన నీ ప్రభావం చూపడం సరైంది కాదు

### దమ్ముంటే రాజినామా చేసి మళ్ళీ గెలువు

### దళితుల జోలికి వస్తే ఊరుకునేది లేదు ఖబడ్దార్

### మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

**వరంగల్ సిటి ప్రభాతవార్త :** వరంగల్ భద్రకాళి ఆలయ సమీపంలోని చెరబండరాజు కాలనీ వాసులకు గత 25 పైగా మంచి నీటి నిలిపివేత, కరెంట్ అంతరాయం సృష్టిస్తున్న కాంగ్రెస్ పాలన ను,ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ని బిఆర్ఎస్ మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడారు.రోజు కూలీ చేసుకొని,బండలు కొట్టి జీవిస్తున్న బ్రతుకుల పై నీ దుర్మార్గపు పాలన ఎక్కువ కాలం సాగిదని,వారికి రాజ్యాంగం కల్పించిన హక్కు లతో సరైన బుద్ధి చెప్పారన్నారు.గత 25 సంవత్సరాల క్రితం ప్రభుత్వం కల్పించిన శాశ్వత నివాస స్థల పట్టాల లోనే స్థిర నివాసం ఏర్పరుచుకున్నారని తెలిపారు. ఇంటి,కరెంట్, నల్లాల పన్ను చెల్లిస్తున్న కూడా అభివృద్ధి పేరుతో నీటి సరఫరా ను నిలిపివేయడం నీ దుర్మార్గ పాలనకు నిదర్శనం అన్నారు. దళితులు దేవాలయం పక్కనే ఉండడం తప్ప అన్నారు. దళితులను కించ పరిచే విధంగా నాయిని రాజేందర్ రెడ్డి వ్యవహరించడం సరైంది కాదని, దళితుల ఇండ్లు కూలుస్తాము, నీరు, కరెంట్ బందు చేస్తాం అంటే బిడ్డా ఖబడ్దార్ ఊరుకునేది లేదని హెచ్చరించారు.పేద బడుగు బలహీన వర్గాలకు దాస్యం ఎప్పుడు అండగా ఉంటాడని తెలిపారు. మానవ హక్కుల కమిషన్ కి వెళ్లడం తో చెరబండరాజు కాలనీ వాసుల సమస్యల పై జస్టిస్ షమిమ్ అక్తర్ గురువారం రోజున కాలనీ వాసులకు సంబంధిత అధికారులు నిరం తరంగా నీటి సరఫరా విద్యుత్ సరఫరా ఇవ్వాలని, మున్సిపల్ అధికారులు ఇళ్లను కూల్చివేయద్దు అని ఆదేశాలు జారీ చేసిందని ధన్యవాదాలు తెలిపారు. అనంతరం నాయిని రాజేందర్ రెడ్డి కి దాస్యం వినయ్ భాస్కర్ సవాల్ విసిరాడు. అడ్డిమార్ గుడ్డి దెబ్బతో ఎమ్మెల్యే అయి నావు, బిడ్డ భద్రకాళి అమ్మవారి సాక్షి గా చెప్తున్నా ఇకమీద ఊరుకునేది లేదు ప్రజల మధ్యలో ఉండు. దమ్ముధైర్యం ఉంటే అసత్య ఆరోపణలపై అభివృ ద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా అన్నారు. రాజీనామా చేసి రా యాభై వేల మెజారిటీ కాదు, 5 వేలు మెజారిటీ వచ్చిన రాజకీయాల నుండి తప్పుకుంటానని అన్నారు.

వార్తకు స్పందన

# నమ్మించి మోసం చేసిన వివాహితుడిపై ఫోక్సో కేసు నమోదు : ఎస్సై తిరుపతి

**బయ్యారం,ప్రభాత వార్త, :** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం లో జనవరి 7 ప్రేమ పేరుతో పదేళ్ల బంధంనం,పెళ్లి మాట వచ్చేసరికి ప్రియుడు పరారు అనే వార్త శీర్షిక కథనం ఎక్స్ క్లూజివ్ న్యూస్ ప్రచురించింది.శుక్రవారం బాధిత మహిళ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తిరుపతి తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మండలంలో పదేళ్లుగా ప్రేమ పేరుతో వంచిం చి,శారీరకంగా లోబర్చుకొని ఓ యువతిని మైనర్ బాలిక నుండి మేజర్ అయ్యేవరకు మాయ మాటలు చెప్పి శారీరకంగా లోబరుచుకొని శీలానికి వెల కట్టే ప్రయత్నం చేసిన భూక్య హుస్సేన్ పై బాధిత మహిళ ఫిర్యాదు చేసిందని,పిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఏరులై పారుతున్న కల్తీ మద్యం....?

### కోల్‌బెల్ట్ ప్రాంతంలో సిండికేట్ మోసం

**ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో :** భూపాలపల్లి కోల్‌బెల్ట్ ప్రాంతంలో కల్తీ మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. కోల్‌బెల్ట్ ప్రాంతంలో నివసించే సింగరేణి కార్మికులు, మద్యం ప్రియుల అమాయకత్వంను ఆసరా చేసుకొని మద్యం సిండికేట్ వ్యాపారులు ప్రతి రోజు మద్యంను కల్తీ చేసి విక్రయాలు చేస్తున్నారు. కల్తీ మద్యం త్రాగటం వలన మద్యం ప్రియులు అనారోగ్యా నికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భూపాలపల్లి పట్టణం తో పాటు మంజూర్‌నగర్, గొర్లవీడు ప్రాంతాల్లో ఏర్పాటు చేయబడిన మద్యం దుకాణాల్లో కల్తీ చేయబడిన అమ్మకాలు జోరుగా సాగుతున్నా యని మద్యం ప్రియులు వాపోతున్నారు. ఎంఆర్‌పి రేటుతో అమ్మకాలు చేస్తున్నామని పేరుకే చెబుతున్న బ్రాండీ షాపు యజమానులు లాభాపేక్ష కోసం మద్యంను రాత్రి వేళల్లో కల్తీ చేసి సొమ్ము చేసుకుంటు న్నట్లు ఆరోపణలు సర్వత్రా విన్పిస్తున్నాయి. సిండికేట్‌కు ఏ విధంగా ప్రత్యేక సైన్యంను ఏర్పాటు చేసుకున్నారో అదే విధంగా కల్తీ చేసే బ్యాచ్‌తో రోజు బ్రాండీ షాపులలో మద్యం సీసాలలో కల్తీ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఎక్కువగా అమ్ముడు పోయే బ్రాండ్లలో సీలును సైతం తొలగించి అందులో నుండి మద్యంను తీసి స్పిరిట్, ఇతర రసాయన పదార్థాలను కలిపి తిరిగి యదాతదంగా సీలు వేసి స్టిక్కర్‌లు అంటించి అమ్మకాలు చేస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. ఈ తంతు గత కొంత కాలంగా నడుస్తున్నా నెలసరి మామూళ్లు తీసుకుంటున్న సంబందిత శాఖ అధాకారులు ఎటువంటి తనిఖీలు చేయకపోవటం గమనార్హం. కల్తీ విక్రయాలపై దృష్టి సారించాలని కోల్‌బెల్ట్ ప్రాంత మద్యం ప్రియులు కోరుతున్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



నల్లబెల్లి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ తాహిర్ భాష ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని గ్రామ సర్పంచ్ అబ్బురబోయిన లత సురేష్ పరామర్శించడంతోపాటు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం రూ. 5100/ ఆ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కారోబార్ కల్తీ సాంబయ్య, పులుసు శ్రీను, వాసం కన్నయ్య, గొల్లపల్లి అశోక్, లక్క లక్ష్మినారాయణ, బొమ్మిడి కొమరారెడ్డి, బోయిన కుమార్, ఉడతల రాజు తదితరులు పాల్గొని రూ.5600 మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ



నల్లబెల్లి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

నల్ల బెల్లి గ్రామ మాజీ సర్పంచ్ పోడేటి అశోక్ తల్లి పోడేటి సారమ్మ అనారోగ్యంతో మృతి చెందగా శుక్రవారం వారి దశ దిన కర్మ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు డాక్టర్ బానోతు సారంగపాణి పాల్గొని చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.వీరితో పాటు మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, నల్లబెల్లి సర్పంచ్ నాగలి జ్యోతి ప్రకాష్, మాజీ సర్పంచ్ రాజారాం యాదవ్‌లు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

## జర్నలిస్టు కుటుంబానికి పరామర్శ

నల్లబెల్లి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త



మండల కేంనరదానికి చెందిన కోడేటి అశోక్ ( ఆదం) తల్లి కోడేటి సారమ్మ గత పది రోజుల కింద అనారోగ్యంతో మృతి చెందారు. కాగా శుక్రవారం సీనియర్ జర్నలిస్ట్ అశోక్ కుటుంబాన్ని బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఫౌండర్ పులి దేవేందర్ ముదిరాజ్, సీనియర్ జర్నలిస్ట్ మిత్రులు అశోక్ కుటుంబాన్ని పరామర్శించి, కోడేటి సారమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ కోడేటి అశోక్ అందరి వాడు అని,ఆయన ఎంతో మందికి తన కలం ద్వారా సేవలు అందించారని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్‌లు ఉగ్గిడి శివుడు,అబ్బు వెంకట్ రెడ్డి, పాలంచ సత్య నారాయణ , వంచ రాజేందర్ రెడ్డి,పిట్టల కుమారస్వామి,కాసర్ల నర్సింహ రెడ్డి,కిరణ్, మధు,అనంతుల రమేష్ గౌడ్, శ్రీనివాస్, శ్రీనివాస్, నరహరి రాజేందర్ రెడ్డి,కాటా శ్రీనివాస్ ముదిరాజ్,శీలం మహేష్ బాబు గౌడ్,శీలం ఆదిత్య గౌడ్,కొడారి రవి, జినుకల కిరణ్ తదితర మిత్రులు పాల్గొన్నారు.

## శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం

చిల్పూర్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :



చిల్పూర్‌లోని శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి ఆలయ ఈవో లక్ష్మీప్రసన్న, సిబ్బంది జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా, అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తోపాటు డీసీపీ రాజమహేంద్ర నాయక్ లను వ కలిసారు. ఈసందర్భంగా ఈనెల 23నుంచి మార్చి 2వ తేదీ వరకు జరిగే శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి బ్రహ్మో త్సవాల ఆహ్వాన పత్రికలను అందచేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఈఓ బి.లక్ష్మీప్రసన్న, జూనియర్ అసిస్టెంట్ కె.మోహన్, అర్చకులు బి.రవీందర్ శర్మ, ఎస్.కృష్ణమాచార్యులు పాల్గొన్నారు.

## యువత మత్తుకు బానిసలు కావద్దు



ఖానాపురం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

యువత మత్తుకు బానిసలై తమ జీవితాలను అందకారం చేసుకోవద్దని ఎస్ఐ రఘుపతి అన్నారు. శుక్రవారం మండలంలోని మనుబోతుల గడ్డ గ్రామపంచాయతీ పరిధిలో పోలీస్ కళాబృందంచే కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు కళాప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లోని యువకులు గంజాయి మత్తుపదార్థాలు వాడకూడదని, మూఢనమ్మకాలపై ప్రజలకు సరైన అవగాహన కల్పించారు. సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా ఉండాలని, ఎవరైనా సైబర్ క్రైమ్ ద్వారా మోసపోయినట్లయితే 1930 కు ఫోన్ చేయాలన్నారు. వాహనాలు నడిపేటప్పుడు అందరూ విధిగా హెల్మెట్లు వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో మనుబోతులగడ్డ సర్పంచ్ ఆబోతు శ్రీలత అశోక్ యాదవ్, ఉప సర్పంచ్ గొడుగు రమా యాకన్న, పాలకవర్గ సభ్యులు రవి రాజు, సాయిలు, రాంబాబు, మైపాషా మీరసాబ్, వరదయ్య, డోలి ఫుల్ సింగ్, గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

## అంగడిని ప్రారంభించిన సర్పంచ్



ఖానాపురం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

ఖానాపురం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన అంగడిని సర్పంచ్ దాసరి రమేష్ పాలకవర్గం గ్రామ ప్రజల నడుమ రిబ్బ కట్ చేసి శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ అంగడిని ప్రారంభించినట్లు తెలిపారు. ప్రతి శుక్రవారం నాడు ఖానాపురం మండల కేంద్రంగా నిర్వహించే వారపు సంతలో కూరగాయలు చిరు వ్యాపారులకు కేవలం 10 రూపాయలు, పశువులకు 30 రూపాయలు రహదారితో అంగడిని ప్రారంభించినట్లు తెలిపారు.ఈ అంగడిని ఖానాపురం పరిసర ప్రాంత ప్రజలు, నర్సంపేట నియోజకవర్గం ప్రజలు వ్యాపారులు చిరు వ్యాపారులు,బేరం చేసే వ్యక్తులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అంగడి నిర్వహణ మొత్తం ఉపసర్పంచ్ ఆధ్వర్యంలో వార్డు సభ్యులు చూసుకుంటారని తెలిపారు. ఖానాపురం చుట్టుప్రక్కల పల్లెలు ఎక్కువగా ఉన్నాయి కాబట్టి వ్యాపారం సమృద్ధిగా నడుస్తుందని దీనిని వ్యాపారస్తులు సద్వినం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఉప్పు రాజు, నిర్వాణ కమిటీ సభ్యులు వేములపల్లి వెంకట ప్రసాద్ రావు, గుండ్లపల్లి విజయ్, చలికంటి మల్లికార్జున్ సభ్యులు కందుల రమాదేవి, కామిశెట్టి లక్ష్మి, శాఖమూరి ముఖేష్ చౌదరి, భూక్య స్రవంతి, ఈలపొంగు కొమరమ్మ, తోటకూరి సంధ్య, గుండ్లపల్లి మంజుల, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మాజీ సర్పంచులు పరుచూరి సుబ్బారావు, తక్కలపల్లి రమేష్, మాజీ ఎంపీటీసీలు బోడ పూలు నాయక్, మాజీ ఉపసర్పంచ్ మేడిద కుమార్, పెద్ద ఎత్తున గ్రామస్తులు, వ్యాపారులు, పాల్గొన్నారు.

## విద్యార్థులకు వాటర్ బాటిల్స్ పంపిణీ

కొడకండ్ల, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :



కొడకండ్ల మండలకేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల 56మంది విద్యార్థులకు వాటర్ బాటిళ్ళను స్థానిక సోలార్ పవర్ కంపెనీకి చెందిన గ్రీన్ కో జిలేష్ పవర్ జనరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ వారు త్రాగునీటికి ఇబ్బంది రాకుండా ఉండాలని స్టీల్ వాటర్ బాటిల్స్‌ను శుక్రవారం పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ కో ప్రతినిధులు పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు దోర్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుచున్న విద్యార్థులకు సహాకరించడం చాలా గొప్పవిషయమని గ్రీన్ కో ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ కో ప్రతినిధి బోయిని నరేష్, ఉపాధ్యాయులు ఉమేష్, వేణు, కవిత, వెంకటయ్య పాల్గొన్నారు.




## ఇందిరమ్మ గృహాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



నెక్కొండ, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

నెక్కొండ మండలంపత్తిపాక తండాలో బోడ రజిత లక్ష్మణ్ నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి నూతన గృహ ప్రవేశ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఆయనతోపాటు నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లావుడ్య తిరుమల్, నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్, మైనార్టీ కాంగ్రెస్ నాయకులు షేక్ షబ్బీర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, సీనియర్ నాయకులు చల్లా పాపిరెడ్డి, ఇండ్ల రవి, పత్తిపాక సర్పంచ్ లావుడ్య సామ్యా నాయక్, యూత్ కాంగ్రెస్ మండల కార్యదర్శి బోడా ప్రవీణ్, బొల్లబోయిన సురేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు రామారావు, కొంగర దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## కంఠమహేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే



నెక్కొండ, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

నెక్కొండ మండలానికి చెందిన దీక్షకుంట్ల గ్రామ గౌడ కులస్థుల ఆరాధ్య దైవం కంటమహేశ్వర స్వామి ప్రత్యేక పూజ కార్యక్రమానికి హాజరైన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి గౌడ కులస్థులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతో పాటు నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లావుడ్య తిరుమల్, నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్, మైనార్టీ కాంగ్రెస్ నాయకులు షేక్ షబ్బీర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, సీనియర్ నాయకులు చల్లా పాపిరెడ్డి, ఇండ్ల రవి, పత్తిపాక సర్పంచ్ లావుడ్య సామ్యానాయక్, యూత్ కాంగ్రెస్ నాయకులు రామారావు, కొంగర దినేష్ గ్రామస్థులు గౌడ కులస్థులు తదితరులు పాల్గొన్నారు.

## వాహనం బోల్తా ఒకరి దుర్మరణం

చెన్నారావుపేట, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త



ద్విచక్ర వాహనం బోల్తా పడి ఓ వ్యక్తి దుర్మరణం చెందిన సంఘటన మండలంలోని లింగగిరి గ్రామ సమీపంలో శుక్రవారం నెలకొంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి లింగగిరి గ్రామానికి చెందిన ఓరుగంటి నరసింగరావు (65 )అనే వ్యక్తి కంది గడ్డ తండాలో జరిగిన శుభకార్యానికి వెళ్లాడన్నారు. తిరిగి వస్తున్న క్రమంలో నెక్కొండ గూడూరు ప్రధాన రహదారి క్రాస్ రోడ్డు ఫ్యాక్టరీ వద్ద ద్విచక్ర వాహనం ప్రమాదవశాత్తు అదుపుతప్పి బోల్తా పడింది అన్నారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడన్నారు. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు కుమార్తె ఉన్నారు. కాగా ముతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్సై రాజేష్ రెడ్డి తెలిపారు.




# ఏడు నెలలుగా 'ఉపాధి' కరువు...!

**ఆకలి కేకల మధ్య ఉపాధి హామీ ఉద్యోగులు..!**

**బస్సు చార్జీలకే అప్పులు జీతాల బకాయిలతో రోడ్డున పడుతున్న కుటుంబాలు..!**

**ఉపాధి పథకం అమలు చేస్తూ.. తమకే ఉపాధి సంక్షోభం..!**

పలిమెల, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు పని కల్పించి, వారి వలసలను అరికట్టే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్షేత్రస్థాయిలో విజయవంతం కావడానికి అహర్నిశలు శ్రమించే ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీవితాలు ఇప్పుడు చీకటిమయమయ్యాయి. గడిచిన ఏడు నెలలుగా జీతాలు



అందకపోవడంతో వారి కుటుంబాలు రోడ్డున పడే స్థితికి చేరుకున్నాయి. జిల్లాలో పని చేస్తున్న 15 మంది ఉద్యోగుల పరిస్థితి వర్ణనాతీతంగా మారింది.

**అప్పు చేస్తేనే పూట గడిచే పరిస్థితి..**

నెల నెలా జీతం వస్తుందని నమ్ముకుని, కుటుంబాలను నెట్టుకొస్తున్న ఈ ఉద్యోగులకు ఏడు నెలలుగా నయా పైసా అందకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు చుట్టుముట్టాయి. పిల్లల స్కూల్ ఫీజులు, ఇంటి అద్దెలు, నిత్యావసర సరుకుల కోసం అప్పులు చేయక తప్పడం లేదు. అప్పు ఇచ్చే వారు కూడా "ఏడు నెలలైనా జీతం రావడం లేదు.. మీరు ఎలా తీరుస్తారు?" అని ప్రశ్నిస్తుండటంతో వారు తీవ్ర అవమానానికి గురవుతున్నారు.

**బాధితుల ఆవేదన..**

"పది మందికి ఉపాధి చూపించే మాకే ఇప్పుడు ఉపాధి లేని పరిస్థితి ఏర్పడింది. ఇంట్లో వాళ్ల ముఖం చూడాలంటే భయమేస్తోంది." అని ఒక బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. విధులకు వెళ్లడమే భారమై కేవలం జీతాలు లేకపోవడమే కాకుండా, విధి నిర్వహణలో భాగంగా మండల కేంద్రాలకు, గ్రామాలకు వెళ్లడానికి కనీసం బస్సు ఛార్జీలకు కూడా డబ్బులు లేని దీన స్థితిలో ఉన్నామని. ఆఫీసుకి వెళ్లాలంటే ప్రతిరోజూ ఇతరుల వద్ద చేయి చాచాల్సి వస్తోందని, పెట్రోల్ ఖర్చులు భరించలేక సొంత వాహనాలను పక్కన పెట్టేసేమని వారు వాపోతున్నారు.

**తక్షణమే స్పందించాలి...**

ప్రభుత్వం మరియు జిల్లా యంత్రాంగం తక్షణమే స్పందించి, పెండింగ్‌లో ఉన్న ఏడు నెలల వేతనాలను వెంటనే విడుదల చేయాలని ఉద్యోగులు ప్రభుత్వాన్ని మరియు జిల్లా అధికారులను కోరుతున్నారు. లేని పక్షంలో తమ కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉందని వారు వాపోతున్నారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

**కొయ్యూరు ఉప సర్పంచ్ లకావత్ సవేందర్**

మల్హర్ రావు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త



మండలంలోని కొయ్యూరు గ్రామపంచాయతీ పరిధిలో ఉప సర్పంచ్ లకావత్ సవేందర్ ఆధ్వర్యంలో శుక్రవారం పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు, మత పెద్దలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి పండ్లు పంపిణీ చేశారు. కులమతాలకు అతీతంగా ప్రతీ ఒక్కరు సోదరభావంతో మెలగాలన్నారు. పవిత్ర రంజాన్ మాసం ప్రారంభ రోజున తన వంతుగా ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముస్లిం మత పెద్దలు ఎండి అయూబ్ ఖాన్, మోర్సబ్, హోలీ, జాకీర్, అతిక్, షారుక్ ఖాన్, ఫెరోజ్ ఖాన్, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు

మల్హర్ రావు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త



మండలంలోని కొండం పేట గ్రామంలో శుక్రవారం జరిగిన రమ్య రవి దంపతుల వివాహ వేడుకలలో మంథని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జ్ పుట్ట మధు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి నాయకులు వాలా యాదగిరిరావు, సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో నీటి ఎద్దడి రాకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలి

**ఎంపిడిఓ క్రాంతి కుమార్**

మల్హర్ రావు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

మండలంలోని పెద్దతూండ్ల, కిషన్ రావు పల్లి గ్రామపంచాయతీ పరిధిలో మిషన్ భగీరథ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని శుక్రవారం మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్ క్రాంతికుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని తాగునీటి సమస్య తలెత్తకుండా భగీరథ పైపులైన్ లీకేజిలు మరమ్మతులు చేసి శుద్ధమైన త్రాగునీరు ను ప్రజలకు అందించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండారి నర్సింగరావు, ఎంపీఓ విక్రమ్ కుమార్, మిషన్ భగీరథ ఏఈ అలేఖ్య, గ్రిడ్ ఏఈ శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శి పెంచాల సతీష్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## జడ్పిటిసి, ఎంపీటీసీ ఎలక్షన్లలో బీసీలకు అధిక టికెట్లు కేటాయించాలి

**బిసి సంక్షేమ సంఘం మండల ఇంచార్జ్ జక్కం రాజేందర్**

మల్హర్ రావు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త



రాష్ట్రంలో జరగనున్న ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల్లో మండలంలో అత్యధిక జనాభా ఉన్న బిసి వర్గాలకు అధిక స్థానాలను కేటాయించాలని మండల బిసి సంఘం ఇంచార్జ్ జక్కం రాజేందర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మండల కేంద్రమైన తాడిచెర్ల లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. మండలంలో ఉన్న ఎంపీటీసీ స్థానాల్లో అధిక సంఖ్యలో బిసిలకు కేటాయించి జెడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలను బిసిలకు రిజర్వేషన్ చేయాలని కోరారు. మేం ఎంతో మాకంతా అని స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన బిసిలకు సామాజిక న్యాయం చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

## ఢీకొట్టిన బొగ్గు లారీ

**కారులో ప్రయాణికులు సురక్షితం**

**నియంత్రణ లేని బొగ్గు లారీల వేగం**

మల్హర్ రావు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త



మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామంలో ఉపరితల బొగ్గు గనులు నిర్వహిస్తున్న ఏఎంఆర్ నుంచి చెల్పూర్ గ్రామంలోని కాకతీయ థర్మల్ పాయింట్‌కు బొగ్గును తరలిస్తున్న బొగ్గు లారీల వేగానికి నియంత్రణ లేకుండా పోతోంది. తాడిచర్ల నుంచి బొగ్గు లోడుతో వెళ్తున్న ఒక లారీ మల్లారం సెంటర్‌లో కారును ఢీకొట్టింది. ప్రయాణికులు భయంతో వణికిపోయారు. దీంతో కారులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ప్రాణభయంతో వణికిపోయారు. అయితే అదృష్టోచితం, కారులో ప్రయాణిస్తున్నవారు క్షేమంగా బయటపడ్డారు. ఎవరూ గాయపడలేదు. అధికారుల నిస్పందనపై ప్రజల కోపం...బొగ్గు లారీల వేగం నిత్యం ప్రజలు, పశువులు తిరిగే గ్రామంలోనే ఇలా ఉంటే బయట రోడ్లపై ఎలా ఉందో అర్థమవుతుంది. అధికారులు ఎవరూ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో లారీల వేగం నియంత్రణ లేకుండా పోతోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి, బొగ్గు లారీల వేగంపై నియంత్రణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## పది విద్యార్థులకు పరీక్ష మెలకువలు చెప్పిన మండల అధికారి నిశాంత్

మహాముత్తారం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త



మహాముత్తారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతి సమయంలో మండల అభివృద్ధి అధికారి నిశాంత్ పర్యవేక్షి ంచారు. పరీక్షలపై అపోహలు తొలగించి మెలకువలు అందజేశారు. పరీక్షలపై విద్యార్థుల్లో ఉన్న అపోహలను తొలగించేందుకు, కొన్ని కీలక మెలకువలను విద్యార్థులకు తెలియజేశారు. శుక్రవారం రాసిన ప్రీఫైనల్ గణిత పరీక్షలో ప్రశ్నాపత్రంలో ఉన్న ప్రశ్నలకు విద్యార్థులు ఎలా జవాబులు రాశారో తెలుసుకున్నారు. సందేహాలున్న ప్రశ్నలకు బోర్డు మీద స్పష్టమైన జవాబులు చేపట్టి వివరించారు.

**కష్టపడి చదువుకోవాలి.. భవిష్యత్ మార్చుకోవాలి...**

పరీక్షల సమయం ఆసన్నమైందని, కష్టపడి చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. తద్వారా భవిష్యత్తును మార్చుకునే అవకాశం ఉందని ప్రోత్సహించారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయుడు ఏడు దొడ్ల సురేందర్‌తో పాటు ఉపాధ్యాయులు లావుడియా ప్రకాష్, హాట్కర్ దేవ్ సింగ్, జటోత్ రామ్ సింగ్, భూక్య మంజుల, రఘుపతి రెడ్డి, జయ మధుకర్ రావు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌లో ఎస్పీ ఆకస్మిక తనిఖీ

మహాముత్తారం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ మహాముత్తారం (ఆడవి ముత్తారం) పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది పనితీరు, రికార్డులను మనస్సులో ఉంచుకుని పరిశీలించారు. మావోయిస్టు ప్రాబల్యం ఉన్న ప్రాంతంలో పోలీస్ సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉండి, విధులు నిర్వహించాలని ఎస్పీ ఆదేశించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల పట్ల తక్షణ చర్యలు తీసుకోవాలని, మధ్యవర్తులకు ఎటువంటి తావు కల్పించకూడదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆడవి ముత్తారం ఎస్ఐ మహేందర్ కుమార్ యాదవ్, పోలీస్ సిబ్బంది ఎస్పీని సాంగత్యం చేసుకున్నారు. జిల్లా భద్రతా ప్రయత్నాల్లో భాగంగా ఈ తనిఖీ జరిగిందని తెలిపారు.

## క్రిమిసంహారక మందుతాగి మహిళ ఆత్మహత్య

**రఘునాథపల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :**



రఘునాథపల్లి మండలం కుర్చపల్లి గ్రామానికి చెందిన చిక్కుడు లత(34) పురుగులమందు తాగి ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 19న రాత్రి భార్యభర్తలు గొడవపడగా శుక్రవారం ఉదయం వ్యవసాయ బావివద్దకు వెళ్లిన లత పురుగులమందు తాగగా మృతరాలీ భర్త చిక్కుడు యాదగిరి తన సోదరునితో కలిసి జనగామ ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందినట్లు తెలిపారు. మృతరాలికి కూతురు, కుమారుడు ఉన్నారు. మృతరాలి తండ్రి ఐలయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నట్లు ఏస్ఐ డి.నరేష్ తెలిపారు.

## బైక్‌ను ఢీకొన్న కారు.. ప్రమాదంలో ఒకరు మృతి - మరొకరికి తీవ్రగాయాలు



**లింగాలఘణపురం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :**

కారు బైక్ ఢీకొన్న ఘటనలో ఒకరు అక్కడికక్కడే మృతిచెందగా మరొకరు తీవ్రంగా గాయపడిన సంఘటన లింగాలఘణపురం మండలం వడిచెర్ల గ్రామశివారులో శుక్రవారం నెలకొంది.సంఘటనకు సంబంధించి లింగాల ఘణ పురం పోలీసులు తెలిపిన వివరాల మేరకు ద్విచక్ర వాహనంపై తిరుమలగిరికి చెందిన బోయిని కొమురయ్య, కొడకండ్ల మండలం నీలిబండ తండాకుచెందిన అంగోతు రమేష్‌లు కొడకండ్లకు వెళ్లుతుండగా జనగామ వైపు వస్తున్న మారుతి ఆల్టోకారు వడిచర్ల గ్రామ శివారులో ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో ప్రమాదంలో బోయిని కొమురయ్య మృతిచెందగా, అంగోతు రమేష్‌కు తీవ్రగాయాలు అయ్యాయని తెలిపారు. సంఘటనకు సంబం ధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## యాదగిరిగుట్ట ప్రాథమిక వైద్యశాలని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

**యాదగిరిగుట్ట ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త ):**

యాదగిరిగుట్ట లోని ప్రాథమిక వైద్యశాలను జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయనను ఆసుపత్రిలోని నర్సులను వైద్యులను సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి లో డాక్టర్ , మెడికల్ సిబ్బంది అందరూ వచ్చారా లేదా అంటూ రిజిస్టర్ చెక్ చేశారు. రోజు ఓపి కి ఎంత మంది వస్తున్నారని ఆయన అడిగి తెలుసుకున్నారు . వైద్యశాలకు వచ్చే రోగులు ప్రతిరోజు ఎక్కువగాఏ సమస్య తో వస్తున్నారు అని ఆయన అడిగి తెలుసు కున్నారు, ఈ వైద్యశాలలో అన్ని వ్యాధులకు తగినటువంటి మెడిసిన్స్ అన్ని సరిపోను అందుబాటులో ఉన్నాయ అని అడిగి వైద్యులను తెలుసుకున్నారు. గత నెలలో ఈ ఆసుపత్రి లో ఎన్ని డెలివరీలు జరిగాయి, అందులో నార్మల్ డెలివరీ ఎన్ని అయ్యాయి అని ఆయన సంబంధిత వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ ఆసుపత్రిలో ఇటీవల నార్మల్ డెలివరీ జరిగిన గర్భిణి స్త్రీ కి ఫోన్ చేసి పుట్టిన బిడ్డ ఆరోగ్యం ఎలా ఉంధమ్మా ఎంత బరువు లో పుట్టారు అని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి లో డాక్టర్ మరియు సిబ్బంది ఎలా రిసీవ్ చేసుకున్నారు అని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి లో మంచి వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచనలు ఇచ్చారు. ఈ ఆస్పత్రిలో ఎవరికి ఎలాంటి ఇబ్బందులు కూడా లేవని చెప్పారు.

## గ్రామాభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర కీలకం

**తుర్కపల్లి,(మోటకొండూర్), ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:**

గ్రామాభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర కీలకమని ఎం పీ డీ ఓ ఇందిరా అన్నారు. శుక్రవారం నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు తొలి విడతలో ఏర్పాటు చే సిన శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతూ వార్డు సభ్యులు గ్రామ అభివృద్ధి పనుల పర్య వేక్షణ, గ్రామ సభలో పాల్గొనడం, ప్రజల సమస్యలు పరిష్కరిం చడంలో ముఖ్య పాత్ర పోషిస్తారని తెలిపారు. శిక్షణ ద్వారా వార్డు స భ్యులకు బాధ్యతలు, అధికారులు,పరిపాలనా విధానం, ప్రజలతో సమర్థవంతమైన కమ్యూనికేషన్ పారదర్శక పాలన పై అవగాహన కలుగు తుందని తెలిపారు.

## విద్యార్థులకు ఇన్ఫోసిస్ సంస్థ కంప్యూటర్ల బహుకరణ



**తరిగొప్పుల, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :**

తరిగొప్పుల మండలంలోని కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ సునీత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఇన్ఫోసిస్ సాఫ్ట్వేర్ కంపెనీ మేనేజర్‌గా పనిచేస్తున్న రాపాక స్వాతి, సిఎస్ ఆర్ కో-ఆర్డినేటర్ రాపాక నాగరాజు పాఠశాల విద్యార్థుల చదువుకోసం శుక్రవారం కంప్యూటర్లను బహుకరణ చేశారు. ఈ సందర్భంగా స్వాతినాగరాజు మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత అంది పుచ్చుకోవడానికి ఉపయోగపడే సాధనమైన కంప్యూటర్లు గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అందుబాటులోఉంటే అన్నిరంగాలలో రాణించగలుగుతారని, బాలికలు, మహిళలు కంప్యూటర్ పరిజ్ఞానాన్ని నేర్చుకున్నట్లయితే ఆర్థిక స్వావలంబనతోపాటు తమ కుటుంబాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్ద గలుగుతారన్నారు. ఇటువంటి ఆలోచన కలిగి ఉన్న ఇన్ఫోసిస్ సంస్థ వ్యవస్థాపకురాలు సుధామూర్తి ఆశయం మేరకు కంప్యూటర్లు అందజేశామని, విద్యార్థులు ఈ కంప్యూటర్లను ఉపయోగించుకుని చక్కటి విషయ పరిజ్ఞానం పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ గౌసియామేడం, ఉపాధ్యాయులు ఉపేంద్ర, కవిత, సంధ్యారాణి సరస్వతి, ఉషారాణి స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలి - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా



**రఘునాథపల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :**

ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. శుక్రవారం రఘునాథపల్లి మండలంభవి గోవర్ధనగిరి గ్రామాన్ని కలెక్టర్ రిజ్వాన్ భాషా సందర్శించి వ్యవసాయ విస్తరణ అధికారి ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమాన్ని సమగ్రంగా సమీక్షించారు. ఈసందర్భంగా ఆవసరమైన పత్రాల పరిశీలన తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. అనంతరం రైతులతో సమావేశమైన జాతీయపథకం అయిన (పీఎంకిసాన్) కింద ఫార్మర్ రిజిస్ట్రేషన్ నమోదు పురోగతిపై వ్యక్తిగతంగా విచారించారు. జిల్లా కలెక్టర్ స్వయంగా ఫార్మర్ రిజిస్ట్రేఐడిని సృష్టించి, రైతులకు ప్రత్యక్షంగా విధానాన్ని వివరించారు. ఫార్మర్ రిజిస్ట్రీ ఐడీ అనేది ప్రతి రైతుకు ప్రత్యేకమైన యూనిక్ ఐడీగా ఉండి. రైతు వద్ద ఉన్న భూములన్నింటి వివరాలను అవి ఏగ్రామం లేదా మండలంలో ఉన్నాసరే ఒకే వేదికపై సమగ్రంగా నమోదు చేస్తుందని తెలిపారు. భవిష్యత్తులో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల మంచి అమలు చేయబడే అన్ని వ్యవసాయ పథకాల ప్రయోజనాలు పొందేందుకు ఈ ఐడీ కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. కార్యక్రమాన్ని నిర్ణీత గడువులో పూర్తి చేయడానికి పంచాయతీ కార్యదర్శులకు అదనపు లాగిన్ సౌకర్యాలు కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి జంగా, మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి, కొమల్ల గోవర్ధనగిరి గ్రామానికి చెందిన పలువురు రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడం కోసమే టాలెంట్ టెస్ట్

**తుర్కపల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త**

మానసిక ఒత్తిడి లేకుండా పదవ తరగతి విద్యార్థులు పరీక్షలను రాయాలని, విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడం కోసమే టాలెంట్ టెస్టులను నిర్వహిస్తున్నామని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన టాలెంట్ టెస్ట్ పస్నాపత్రాలను సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.

## ప్రమాదాల నియంత్రణకు బారికేడ్ల ఏర్పాట్లు



**బచ్చన్నపేట, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :**

ప్రమాదాల నియంత్రణకు బారికేడ్లను ఏర్పాటు చేసినట్లు బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామసర్పంచ్ ఎండి.ఫిరోజ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం రద్దీగా ఉండే రోడ్డుపై ప్రమాదాల నివారణకు రేడియం స్టిక్కర్లతో కూడిన బారికేడ్లను ఏర్పాటు చేయడానికి సహకరించిన వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్, వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ నెంబర్ ఆముదాల భూపాల్‌రెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. వారి సహకారంతో బారికేడ్లు ఏర్పాటు చేయడం జరిగిందని, అడిగిన వెంటనే సహకరించినందుకు గ్రామం తరపున వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ ఎండి.ఫిరోజ్, గ్రామ కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ ఉమేష్‌చంద్ర, గ్రామశాఖ అధ్యక్షులు మహేందర్‌రెడ్డి, వార్డ్ మెంబర్స్ గడ్డం అచ్చి, జూల నర్సింహులు, ఆరె సతీష్, శ్రీపతి చిరంజీవి, తీగల రవి, పోతుగంటి ప్రకాష్, బుడిగి నవీన్, జైపాల్ రెడ్డి, సిద్ధార్థ, మార్క్ తదితరులు పాల్గొన్నారు.

## అదనపు కలెక్టర్‌ను కలిసిన గ్రంథాలయ సంస్థ చైర్మన్



**జనగామ కల్చరల్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :**

జనగామ జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌ను శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని తన కార్యాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారజోడు రాంబాబు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా జిల్లాకేంద్రంలో నూతన గ్రంథాలయ భవనం నిర్మాణంకోసం రూ.2కోట్ల నిధులు మంజూరు కోసం చేసే ప్రయత్నం, స్థానిక సంస్థల నుంచి వచ్చే గ్రంథాలయ సెస్సు వసూలుకోసం అధికారులకు తగు ఆదేశాలు జారీ చేయాల్సిందిగా కోరినట్లు తెలిపారు. ఈ సమావేశంలో సంస్థ కార్యదర్శి యం.సుధీర్ పాల్గొన్నారు.

## మున్నూరుకాపు సంఘం నూతన కమిటీ



**బచ్చన్నపేట, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండలం పొచ్చన్నపేట గ్రామ మున్నూరుకాపు సంఘం నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన ఎన్నికల్లో అధ్యక్షులుగా జుల కిష్టయ్య, ప్రధాన కార్యదర్శిగా చింతపండు బాలకృష్ణ ప్యానెల్ విజయం సాధించారు. ఉపాధ్యక్షులుగా గోపాల నర్సిములు, సభ్యులుగా ముదం సిద్దయ్య, జుల భాస్కర్లను సలహాదారులుగా చింతపండు ఆంజయ్య, మట్టి బిక్షపతి, జుల క్రిష్ణలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఈ గౌరవ పదవులు అప్పగించిన సంఘం నాయకులకు పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సంఘం అభివృద్ధికి ప్రభుత్వం నుంచి రావలసిన పథకాలు కూడా అందరికీ అందేవిధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. -

# పుష్కర ఘాట్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

రామచంద్రాపురం ఘాట్‌ను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్.





**వెంకటాపురం ప్రభాత వార్త**,వచ్చే ఏడాది జరగనున్న గోదావరి నది పుష్కరాల సందర్భంగా జిల్లా అధికార యంత్రాంగం ముందస్తు ప్రణాళికలతో గోదావరి పరివాహక ప్రాంతాలలో పుష్కర ఘాట్ల అభివృద్ధికి ముందడుగు వేస్తోంది. ఈ క్రమంలో వెంకటాపురం మండల పరిధిలోని రామ చంద్రాపురం పుష్కర ఘాట్‌ను ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్, జిల్లా అభివృద్ధి అధికారి శుక్రవారం పరిశీలించారు. స్థానిక సర్పంచ్, గ్రామ ప్రజలు, పలు శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్అండ్‌బీ రహదారి నుంచి పుష్కర ఘాట్ వరకు సీసీ రోడ్డు నిర్మాణం, విద్యుత్ సరఫరా ఏర్పాటు వంటి అంశాలపై అధికారులు సమీక్షించారు. ఘాట్ వద్ద ఉన్న శివాలయానికి నిరంతర విద్యుత్ సరఫరా కల్పించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. అనంతరం స్థానిక సర్పంచ్ అడిషనల్ కలెక్టర్‌కు శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం పాత్రాపురం గ్రామ పంచాయతీ రైతు వేదిక వద్ద నిర్వహించిన సమావేశంలో అడిషనల్ కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శనివారం నుంచి నిర్వహించే నూతన సర్పంచ్‌ల శిక్షణ తరగతులకు అందరూ తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశించారు. పంచాయతీ అభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలని సూచించారు.నిధుల వినియోగంలో ఎలాంటి అవకతవకలు జరిగినా ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఎండాకాలం నేపథ్యంలో నీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.పంచాయతీల్లో ఏ సమస్య ఉన్నా వెంటనే సంబంధిత శాఖలకు తెలియజేయాలని కోరారు. పలు శాఖల అధికారులు నూతన సర్పంచ్‌లు,ఉపసర్పంచ్‌లతో మాట్లాడి తమ సంప్రదింపు నంబర్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి, తహసీల్దార్, నూతన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు, పలు శాఖల అధికారులు, ఏఈలు, డీఈలు, ఏఈవోలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

# సమాజ సేవకు నేను సైతం..

మానవతా దృక్పథంతో 25వ మెగా కంటి వైద్య శిబిరం నిర్వహణ.

విజయవంతమైన మెగా కంటి వైద్య శిబిరం.

## పదవులుకన్నా ప్రజాసేవే ముఖ్యమంటున్న భూక్య జంపన్న







**ములుగు ప్రభాత వార్త** సమాజ సేవకు నేను సైతం అంటూ.. భూక్య జంపన్న మానవతా దృక్పథంతో 25 మెగా కంటి వైద్య శిబిరాలు ఇప్పటివరకు నిర్వహించారు. పదవుల కన్నా ప్రజాసేవ ముఖ్యమంటూ అదే నినాదాన్ని ఆచరణలో చూపిస్తున్న బీఆర్ఎస్ ములుగు జిల్లా యువ నాయకుడు భూక్య జంపన్న మరోసారి తన సేవా కార్యక్రమాలతో ముందుకొచ్చారు. ఆయన ఆధ్వర్యంలో నిర్వహించిన 25వ ఉచిత మెగా కంటి వైద్య శిబిరం ఘనవిజయం సాధించింది. ములుగు జిల్లా వివిధ మండలాల గ్రామాల నుంచి 240 మందికి పైగా ప్రజలు శిబిరానికి హాజరై కంటి పరీక్షలు చేయించుకున్నారు. వీరిలో 38 మందికి కంటి లోపాలు ఉన్నట్లు వైద్యులు గుర్తించి శస్త్రచికిత్స కోసం హైదరాబాద్‌లోని శంకర నేత్రాలయకు ప్రత్యేక బస్సు ద్వారా పంపించారు. ములుగు ఎస్‌బీఐ రోడ్డులోని జంపన్న కార్యాలయంలో నిర్వహించిన ఈ శిబిరంలో బీపీ, షుగర్ తదితర ప్రాథమిక పరీక్షలు కూడా ఉచితంగా నిర్వహించారు. ఖరీదైన శస్త్రచికిత్సలు చేయించుకోలేని వృద్ధులు, దూరప్రాంత గిరిజనులు, గ్రామీణ ప్రజలకు స్థానికంగానే పరీక్షలు చేసి, అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించేలా చర్యలు తీసుకున్నారు. కంటి లోపం ఉన్నవారికి ఉచిత కళ్లజోడులు కూడా అందజేశారు.నిరుపేదలకి అండగా ఉండాలనే సంకల్పబలం." సర్వేంద్రియానం నయనం ప్రధానం" అన్న నానుడిని సార్థకం చేస్తూ కంటి వెలుగు కోల్పోతున్న నిరుపేదలకు అండగా నిలవాలనే సంకల్పంతో ఇప్పటివరకు 25 సార్లు మెగా కంటి వైద్య శిబిరాలు నిర్వహించడం జిల్లాలో చర్చనీయాంశమైంది. ఇప్పటికే వందలాది మంది లబ్ధిదారులు ఈ శిబిరాల ద్వారా చికిత్స పొందినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సేవా కార్యక్రమాలకు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు చేపట్టిన "కంటి వెలుగు" కార్యక్రమం స్ఫూర్తిగా నిలిచిందని జంపన్న పేర్కొన్నారు. అంధత్వ రహిత సమాజం లక్ష్యంగా ప్రతి ఒక్కరికీ కంటి వెలుగు అందించడమే తమ సంకల్పమని తెలిపారు.ఉచిత కంటి వైద్య శిబిరంతో లబ్ధిదారుల ఆనందం"డబ్బుల్లేక ఇంతకాలం చికిత్స చేయించుకోలేక పోయాం. ఇప్పుడు మా జిల్లాలోనే పరీక్షలు చేసి ఆపరేషన్ కూడా ఉచితంగా చేస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది," అని పలువురు వృద్ధులు ఆనందం వ్యక్తం చేశారు. పదవుల కోసం కాకుండా ప్రజల కోసం పని చేసే నాయకత్వం అరుదుగా కనిపిస్తున్న ఈ రోజుల్లో భూక్య జంపన్న సేవా తపన ములుగు జిల్లాలో ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెడుతోంది. ఆయన చేపడుతున్న ఈ కార్యక్రమాలు మరింత విస్తరించి మరెందరో నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

## సమ్మయ్య కుటుంబానికి అండగా ఉంటాం



**గోవిందరావుపేట ప్రభాతవార్త** సమ్మయ్య కుటుంబానికి అండగా ఉండి ఆదుకుంటామని,చల్వాయి సర్పంచ్ మేకల రాధా సుదర్శన్ అన్నారు. శుక్రవారం మండలంలోని చల్వాయి గ్రామానికి చెందిన అనిరెడ్డి సమ్మయ్య తల్లి మణెమ్మ దశ దిన ఖర్మ కు సర్పంచ్ హాజరై సమ్మయ్య కుటుంబ సభ్యులను ఓదార్చి మన్నెమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గనపాక సధాకర్, చల్వాయి గ్రామ కార్యదర్శి రాజశేఖర్ , సోమలగడ్డ కార్యదర్శి శ్రీధర్ , కార్యదర్శి చుంచు భారతి , మరియు రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు

# ములుగు వార్త

## మేడారం జాతరపై పుస్తకం విడుదల

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,



కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ "గాడెస్ ఆఫ్ ఫోక్" పేరుతో మేడారం జాతరపై ప్రచురించిన ప్రచురణను శుక్రవారం గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క విడుదల చేశారు. అరుదైన ఛాయాచిత్రాలతో పుస్తకాన్ని సంకలనం చేసిన ప్రముఖ చిత్రనిర్మాత బి.నర్సింగ్ రావు, ట్రస్ట్ సభ్యులు రిటైర్డ్ ఐఏఎస్ అధికారులు బిపి ఆచార్య, బివి పాపారావు, రిటైర్డ్ ఎన్ఐటి ప్రొఫెసర్ పాండురంగారావు, కె శ్రీధర్ రిటైర్డ్ డిజిపి ఎం రతన్ జె పూలే ప్రజా భవన్‌లో జరిగిన కార్యక్రమానికి హాజరయ్యారు. ట్రస్ట్ చేసిన కృషిని మంత్రి ప్రశంసించారు. సమ్మక్క సారలమ్మ జాతరను యునెస్కో ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తించడానికి అవసరమైన ప్రతిపాదనను సిద్ధం చేయాలని కోరారు.

## కూంబింగ్‌లో విషాదం

ఐఈడీ పేలుడు.. జవాను తీవ్రగాయాలు.

**వెంకటాపురం ప్రభాత వార్త,** కూంబింగ్ ఆపరేషన్‌కు వెళ్లిన భద్రతా సిబ్బందికి చెందిన జవాను ఐఈడీ బాంబు పేలుడులో తీవ్రంగా గాయపడిన ఘటన శుక్రవారం సాయంత్రం చోటుచేసుకుంది.పామునూ రు అటవీ ప్రాంతంలో కూంబింగ్ నిర్వహిస్తున్న 39వ బెటాలియన్‌కు చెందిన జవాను నవజిత్ పాఠాక్ విధుల్లో భాగంగా అడవిలో శోధన చేపట్టారు. ఈ సమయంలో అనుమానాస్పద ప్రాంతంలో అడుగుపెట్టగా, భూగర్భంలో అమర్చిన ఐఈడీ బాంబు ఒక్కసారిగా పేలింది. పేలుడుతో ఆయనకు తీవ్ర గాయాలు అయ్యాయి. సహచర సిబ్బంది అప్రమత్తమై వెంటనే ప్రాథమిక చికిత్స అందించి హెలికాప్టర్ ద్వారా వెంకటాపురం తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం అంబులెన్స్‌లో వరంగల్‌కు తరలించినట్లు అధికారులు తెలిపారు.ఈ ఘటనతో అటవీ ప్రాంతంలో ఉద్రిక్తత నెలకొంది. భద్రతా బలగాలు అప్రమత్తమై పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టినట్లు సమాచారం.

## హనుమకొండలో చీఫ్ మినిస్టర్స్ కప్-2025 ఎడిషన్-2 ప్రారంభం.

ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే,ఎంపీ..

**ప్రభాతవార్త సుబేదారి:** రూరల్ టు గ్లోబల్ – క్రాఫ్టింగ్ ఛాంపియన్స్" నినాదంతో నిర్వహిస్తున్న చీఫ్ మినిస్టర్స్ కప్–2025 (ఎడిషన్–2) క్రీడోత్సవాన్ని హనుమకొండలోని రివిలీ గ్రౌండ్‌లో ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు మరియు పార్లమెంట్ సభ్యులు శ్రీమతి కడియం కావ్య గారు ,జిల్లా కలెక్టర్ శ్రీమతి స్నేహ శబరీష్ గారు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి వరకు క్రీడాకారులను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ క్రీడోత్సవాలను నిర్వహిస్తోందన్నారు. యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ప్రతిభను చాటాలని పిలుపునిచ్చారు.క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందిస్తాయని పేర్కొంటూ, గ్రామీణ ప్రాంతాల నుంచి మరిన్ని ప్రతిభావంతులు రాష్ట్రానికి, దేశానికి కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు.యువత క్రీడల్లో రాణించేందుకు ప్రభుత్వం అవసరమైన ప్రోత్సాహం అందిస్తోందని తెలిపారు. క్రీడలను కెరీర్‌గా ఎంచుకునే వారికి ఈ వేదిక దోహద పడుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా అధికారి అశోక్,ఏసీపీ నర్సింగరావు,సారంగపాణి,ప్రభాకర్ రెడ్డి,క్రీడాకారులు, కోచ్‌లు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు అధికారులు పాల్గొన్నారు.

# జూనియర్ కళాశాలకు కంప్యూటర్ల బహుకరణ

**గోవిందరావుపేట ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు శుక్రవారం ఇన్ఫోసిస్ సంస్థ ద్వారా కంప్యూటర్లను బహుకరించారు. ఇన్ఫోసిస్ ఉద్యోగులు రాపాక నాగరాజు స్వాతి దంపతులు ఈ కంప్యూటర్లను కళాశాల ప్రిన్సిపల్కు అందించడం జరిగింది. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ధర్మకంచ, జనగామ ప్రిన్సిపాల్ నాముని పావని కుమారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఇన్ఫోసిస్ సంస్థ అధిపతుల సుధా నారాయణమూర్తి ఆశయాల మేరకు హైదరాబాద్లో పనిచేస్తున్న రాపాక నాగరాజు మరియు స్వాతి దంపతులు కళాశాలలో చదువుతున్న విద్యార్థుల కొరకు మూడు కంప్యూటర్ సిస్టమ్ లను బహుకరణ చేయడం జరిగింది. కంప్యూటర్ల దాత స్వాతి మాట్లాడుతూ నేటి కాలంలో కంప్యూటర్స్




విద్య ఎంతో అవసరం అని నేను పుట్టి పెరిగిన ఈ ప్రాంతంలో ఉన్న కళాశాల విద్యార్థులకు కంప్యూటర్స్ అందించడం చాలా సంతోషం అని భవిష్యత్తులో ఇంకా కొన్ని కంప్యూటర్స్ అందించి కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగింది. కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ గట్టు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్ డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్, మా శెట్టి సంతోష్, రామిని జగదీష్, పడకంటి రవీందర్ మరియు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడల్లో సిల్వర్ మెడల్స్ పొందిన లావణ్య, వినీత

**విద్యార్థులను అభినందించిన కళాశాల అధ్యాపక బృందం.**

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం ఫిబ్రవరి 20** ఉమ్మడి వరంగల్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యూత్ వాలీబాల్ క్రీడలు యువతి మరియు యువకులకు 12022026 రోజున నిర్వహించగా అందులో ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాల ములుగు విద్యార్థినిలు ఇద్దరు పాల్గొని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది. రాష్ట్రస్థాయిలో వాలీబాల్ క్రీడలు 16022026 నుండి 19022026 వరకు నిర్వహించడం





జరిగింది. ఈ రాష్ట్ర స్థాయి పోటీల్లో డిగ్రీ ప్రథమ సంవత్సర విద్యార్థినులు లావణ్య మరియు వినీత పాల్గొని సిల్వర్ మెడల్స్ గెలుపొందారని ప్రిన్సిపల్ బి.ప్రమీల తెలిపారు ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టరు ఏ సృజన కళాశాల ఏ.వో కే .సమ్మయ్య ,పి.డి దీ. అరుణ మరియు టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ సిబ్బంది సిల్వర్ మెడల్స్ గెలుపొందిన విద్యార్థినులను అభినందించారు.

# క్షయ నిర్ధారణ పరీక్షలు

**వెంకటాపురం ప్రభాతవార్త**



వెంకటాపురం మండలంలో ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంలో క్షయ నిర్ధారణ పరీక్షలు, మొబైల్ ఎక్స రే, తెమడ సేకరణ పరీక్షలు జిల్లా వైద్య అధికారి డాక్టర్ గోపాల్ రావు ,క్షయ ప్రోగ్రాం అధికారి చంద్ర కాంత్ సూచనల ప్రకారం ఉచిత మొబైల్ ఏఐ చెస్ట్ ఎక్స రే స్క్రీనింగ్ క్యాంపును నిర్వహించినట్లు వైద్య అధికారులు తెలిపారు. ఈ శిబిరంలో 148 మందికి ఎక్స్ రే తీయడం,తెమడ సేకరణ జరిగిందని పేర్కొన్నారు. శిబిరం వద్దకు



వచ్చిన వారికి క్షయ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో దయాబెటిక్. ఐ పవర్ టెన్షన్. జ్వరం. దగ్గు ఇతర వ్యాధికలిగిన ప్రతి ఒక్కరూ పరీక్ష చేసుకోవాలని తెలిపారు. ఆధునిక ఆర్టిఫిషియన్ ఇంటిలిజెంట్ టెక్నాలజీ తో ఐదు నిమిషాలలో ఎక్రే పరీక్ష పూర్తవుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో టీవీ లెటర్ ఇండియా డిస్టిక్ కోఆర్డినేటర్ టి రాజు, ఎక్రే టెక్నీషియన్ సంతోష్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది టిబి సూపర్వైజర్ వెంకటేశ్వరరావు. పి హెచ్ ఎన్. యాకమ్మ. హెచ్ ఇ ఓ కోటిరెడ్డి, హెచ్ వి రామలక్ష్మి, ఏఎన్ఎం, హెల్త్ అసిస్టెంట్ , ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల కేంద్రంగా ఓరుగల్లు...

**ప్రతిభను గుర్తించేందుకే సీఎం కప్..**

**ఎంపీ కడియం కావ్య**

**అట్టహాసంగా సీఎం కప్ అథ్లెటిక్స్ పోటీలు**

**ప్రభాతవార్త సుబేదారి:** క్రీడాకారులకు కావలసిన కనీస సౌకర్యాలను సమకూరుస్తూ వారిని అంతర్జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా సీఎం కప్ క్రీడలు నిర్వహిస్తున్నట్లు వరంగల్ ఎంపీ కడియం కావ్య తెలిపారు. సీఎం కప్ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలు శుక్రవారం సాయంత్రం హనుమకొండ జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీ మాట్లాడుతూ ప్రతిభ ఉండి ప్రోత్సాహం కరువైన నైపుణ్యం గల క్రీడాకారులను గుర్తిస్తూ వారిని ప్రోత్సహించేందుకు ఈ పోటీలు దోహదపడతాయన్నారు. జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులకు నిలయమైన ఓరుగల్లులో ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని మెరుగైన క్రీడా సదుపాయాలు సమకూర్చినట్లు చెప్పారు. చిన్నారులను బాల్యం నుండే క్రీడల పట్ల ఆకర్షితుల్ని చేసేందుకు హన్మకొండలో క్రీడా పాఠశాల నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడల్లో భాగస్వాములు అయితే మానసికంగా దృఢంగా ఉంటారు అన్నారు. మరో అతిథి వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం క్రీడలను నిర్లక్ష్యం చేసిందన్నారు. అన్ని రంగాలతో పాటు క్రీడా రంగాన్ని ప్రోత్సహించాలనే సంకల్పంతో స్వతహాగా క్రీడాకారుడైన ముఖ్యమంత్రి నేతృత్వంలో గత రెండేళ్లుగా గణనీయంగా క్రీడల అభివృద్ధి జరిగిందన్నారు. ఫలితంగా అంతర్జాతీయ వేదికపై తెలంగాణ క్రీడాకారులు పతకాల పంట పండిస్తున్నట్లు తెలిపారు. హనుమకొండ కేంద్రంగా కోట్లాది రూపాయల వ్యయంతో క్రీడా మౌలిక సదుపాయాలు కల్పించినట్లు చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని క్రీడా సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. . ఆటగాళ్లు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ అందుకనుగుణంగా నగదు నజరానాలను పొందవచ్చున్నారు. గత కొన్నేళ్లుగా జె ఎన్ ఎస్ వేదికగా కోట్లాది రూపాయల వ్యయంతో క్రీడలు అభివృద్ధి జరిగిందన్నారు. జిల్లా క్రీడలు యువజన అధికారి అశోక్ కుమార్ మాట్లాడుతూ 33 జిల్లాల నుండి దాదాపు 1600 మంది క్రీడాకారులు హాజరైనట్లు చెప్పారు. అనంతరం ఎంపీ కడియం కావ్య ఈ పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సారంగపాణి, వరంగల్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ చైర్మన్ గట్టు మహేష్ బాబు, హనుమకొండ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు, డా.పి.రమేష్ రెడ్డి, ఎస్జీఎఫ్ సెక్రెటరీ ప్రశాంత్, పెటా అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి వివిధ జిల్లాల నుంచి విచ్చేసిన క్రీడాకారులు, కోచ్ లు, మేనేజర్లు పాల్గొన్నారు.



# ఏటూరునాగారం వార్త

# ఉచితం గ్యాస్ కనెక్షన్లు పంపిణీ

**గోవిందరావుపేట ప్రభాతవార్త.**



మండలంలోని పసర గ్రామపంచాయతీ పరిధిలోని 2వ వార్డులో గ్యాస్ కనెక్షన్ లేక ఇబ్బంది పడుతున్న 20 కుటుంబాలకు శ్రీ ముకుంద ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ వారి సహకారంతో శుక్రవారం ఉచిత గ్యాస్ కనెక్షన్లు ఇప్పించడం జరిగింది. ఉచిత గ్యాస్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రెండవ వార్డు సభ్యురాలు జక్కు సదాలక్ష్మి హాజరై లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ ముకుంద గ్యాస్ ఏజెన్సీ యాజమాన్యం జక్కు రాజు గౌడ్ గీతరాణి , అభినవా వినయ్ కుమార్, జక్కు రణదీప్ గౌడ్, గోనెల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత నాయకులపై అక్రమ కేసులు

**సుమన్ ని వెంటనే విడుదల చేయాలి: నిమ్మగడ్డ ప్రవీణ్.**

**మంగపేట ఫిబ్రవరి20, ప్రభాతవార్త.** అక్రమంగా అరెస్టు చేసి అదిలాబాద్ సెంట్రల్ జైల్లో రిమాండ్ లో ఉన్న దళిత నాయకులు మాజీ ఎంఎల్ఏ బాల్క సుమన్ను వెంటనే విడుదల చేయాలి నిమ్మగడ్డ ప్రవీణ్ భారత రాష్ట్ర సమితి పార్టీ ములుగు జిల్లా నాయకులు క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు గెలిపించుకోవడానికి మా దళిత నాయకుడు పై అక్రమ కేసులు



పెట్టి జైలుకు పంపించిన అంతమాత్రాన కేతనపల్లి మున్సిపాలిటీ మీ సొంతం కాదు ఏదేమైనా క్యాతనపల్లి మున్సిపాలిటీ లో గెలిచేది బిఆర్ఎస్ పార్టీ నే ఎగిరేది గులాబీ జెండానే మంత్రి వివేక్ చెన్నూర్ లో ఎన్ని కుట్రలు పన్నిన వచ్చే ఎలక్షన్లో కూడా గెలిచేది మా దళిత నాయకుడు బాల్క సుమన్ ఇది ప్రజాస్వామ్య రాజ్యమా లేక కాంగ్రెస్ పార్టీ అరాచక రాజ్యమా ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారు మీరు ఎన్ని కుట్రలు చేసిన ఎంతమందిని జైల్లోకి పంపిన ఉద్యమ నాయకుడు బాల్క సుమన్ని వెంటనే విడుదల చేయాలి, ప్రజాపాలన అని చెప్పుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమీ లేదని, ఏద్దేవా చేశారు, మోసపూరిత హామీలతో గద్దెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం, తెలంగాణ ప్రజలను అన్ని విధాలకు ఇబ్బంది పెడుతుందని అన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వనీకి త్వరలోనే తెలంగాణ ప్రజలు బుద్ధి చెప్పుతారు అని అన్నారు

# దేవన్నపేట పంప్ హవుజ్నీ సందర్శించిన మాజీ మంత్రి తన్నీరు. హరీష్ రావు



**కాజిపేట్ ఫిబ్రవరి20(ప్రభాత వార్త)** వర్ధన్నపేట నియోజకవర్గం గ్రేటర్ వరంగల్ 65వ డివిజన్ పరిధిలోని దేవన్నపేట గ్రామంలోని జువ్వాడి చొక్కా రావు దేవాదుల ఎత్తిపోతల పథకంను (దేవన్నపేట పంప్ హవుజ్ 3 31 ఎండబ్ల్యూ ఫేజ్3)బి.ఆర్ ఎస్.ఎల్.పి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి, తన్నీరు.హరీష్ రావు తో కలిసి పరిశీలించి అనంతరం నిర్వహించిన ప్రెస్ మీట్ కార్యక్రమంలో పాల్గొన్న వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, అరూరి. రమేష్ ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్, చల్లా ధర్మారెడ్డి,పెద్ది సుదర్శన్ రెడ్డి,గండ్ర వెంకటరమణారెడ్డి,మాజీ కార్పొరేషన్ చైర్మన్లు నాగూర్ల వెంకన్న,ఎర్రోళ్ల శ్రీనివాస్, మర్రి యాదవ రెడ్డి,ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## పేదల పొట్ట కొడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

ఫిబ్రవరి 20, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్



:భద్రకాళి దేవస్థానం వద్ద ఉన్న చెరబండ రాజుల కాలనీవాసులతో కలిసి శుక్రవారం రోజున మీడియా తో ప్రభుత్వం మాజీ చీఫ్ హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూఅధికారం ఉంది కదా అని అభాగ్యులకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోం, తెలంగాణ జాతిపిత కేసీఆర్ 60 ఏండ్ల ప్రత్యేక తెలంగాణ కలను సాకారం చేసిండు. తెలంగాణ సాధన కోసం గాంధీ మార్గంలో పోరాడారు. సాధించిన తెలంగాణను అంబేద్కర్ స్ఫూర్తితో దేశానికి ఆదర్శంగా నిలిపారు అని అన్నారు. 500 పైగా సంక్షేమం పథకాలను అమలు చేశారు. విద్యలో విన్నూత్న గా విదేశీ విద్య ను ప్రవేశపెట్టారు.10 ఏండ్ల బీఆర్ఎస్, కేసీఆర్ పాలనలో సంక్షేమం అభివృద్ధి ప్రజలకు చేరువైందని అన్నారు. కాంగ్రెస్ 2 ఏళ్ల పాలన నీచమైన పాలన కొనసాగిస్తోంది, దళితులను దూషిస్తోంది, దళిత నాయకులను అరెస్ట్ చేస్తున్నారు, దాడులు చేస్తున్నారు. ఎన్నికల వరకే రాజకీయం కానీ కాంగ్రెస్ నాయకులు ప్రజా సంక్షేమం మరిచి నిరంతరం రాజకీయాలు చేస్తున్నారు అని అన్నారు. 420 హామీలు 6 గ్యారంటీల అమలు మరిచారు.ప్రజల తరఫున ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకుల పై ప్రతీకార చర్యలకు పాల్పడుతున్నారు. దళితులు గుడిసెలు వేసుకొని ఉండడం తప్పా, ఇక్కడ రాజ్యాంగం పై అవగాహన లేని ప్రజాప్రతినిధులు ఉన్నారు. పేదలకు నీళ్లు కట్ చేయిస్తూ... కరెంట్ కట్ కాలేదా... ఇల్లు కూల్చుతామని బెదిరిస్తున్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం ప్రజలకు కనీస హక్కులను ఇచ్చింది. ఆ హక్కులను కాంగ్రెస్ కాలరాస్తోంది.అధికారం ఉన్నా లేకున్నా ప్రజలతోని వినయ్ భాస్కర్ ఉంటాడు. ప్రజల తరఫున పోరాడుతాడు అని అన్నారు.బడుగు బలహీన వర్గాలకు అన్ని వర్గాలకు అండగా ఉంటాను, చెరబండ రాజు కాలనీ వాసులు అందరి కలిశాక నా దగ్గరకు వచ్చారు., రెండేళ్లు గడిచినయ్. నాయిని నీ నిజ స్వరూపం బయట పడుతోంది, పిచ్చి పిచ్చి మాటలలు వెకిలి చేష్టలు చేస్తున్నావ్, పేదల ఇండ్లు కూల్చిండు కాదు పేదలకు పట్టాలు ఇవ్వు, ప్రజలకు అందుబాటులో ఉండు, పేదలు గుడిసెలు చిరు వ్యాపారుల జోలికి రావొద్దు అని అన్నారు. అధికారులు పేదల జోలికి వెళ్ళకండి, పేదల సమస్యను మనసుతో వినాలి న్యాయం చేయాలి, నువ్వు చేస్తున్న అభివృద్ధి మీద నమ్మకం నీకుంటే, నామీద నువ్వు చేసిన విమర్శలు నిజమని నువ్వు నమ్మితే రాజీనామా చెయ్, నేను ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటా, మరొకసారి చెబుతున్నా... బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం జనతా గ్యారేజ్ లా పని చేస్తోంది. గులాబీ శ్రేణులు ప్రజల తరఫున పోరాడుతున్నారు.

## మహిళా న్యాయవాదుల సదస్సును జయప్రదం చేయండి

ఫిబ్రవరి 20, ప్రభాతవార్త, సుబేదారి



:అవనిలో సగమైన మహిళలు సమాజంలో ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్న న్యాయ వ్యవస్థలో కూడా ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని అట్టి సమస్యలపై ఈ నెల 28న ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో జరుగు మహిళా న్యాయవాదుల తెలంగాణ రాష్ట్ర సదస్సుకు మహిళా న్యాయవాదులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని వరంగల్, హనుమకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలస సుధీర్, పులి సత్యనారాయణ లు పిలుపునిచ్చారు. హనుమకొండ జిల్లా కోర్టు ఆవరణలో మహిళా న్యాయవాదులతో కలసి శుక్రవారం సదస్సు గోడ పత్రికలను, కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. మహిళలు న్యాయ వ్యవస్థలో రాణిస్తునపటికీ వివక్షను ఎదుర్కొంటున్నారని, ఐక్యతతో ఆ వివక్షను ఎదుర్కొని సమాన అవకాశాలను పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐ ఎల్ పి ఎ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిని నరేందర్ మాట్లాడుతూ మహిళా న్యాయవాదుల సదస్సుకు ముఖ్య అతిథిగా పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క, విశిష్ట అతిథులుగా జస్టిస్ తిరుమలదేవి ఈడ, ప్రత్యేక ఆహ్వానితులుగా ఐ ఎల్ పి ఎ జాతీయ అధ్యక్షురాలు సుజాత చౌదంటే హాజరవుతారని, భారతీయ న్యాయ వ్యవస్థ దాని పితృస్వామ్య స్వభావం మహిళా న్యాయమూర్తులు, న్యాయవాదులు, ప్రాసిక్యూటర్లు వారి వృత్తిపరమైన అభివృద్ధి పరిష్కారాలలో ఎదుర్కొంటున్న సమస్యలు అనే అంశంపై హై కోర్టు రిటైర్డ్ జడ్జి జి రాధారాణి సందేశం ఇస్తారని తెలిపారు. న్యాయ రక్షకులను రక్షించండి, మహిళా న్యాయవాదులపై ప్రత్యేక దృష్టి సారించి న్యాయవాదుల రక్షణ చట్టం యొక్క రాజ్యాంగ అవసరం అనే అంశంపై ఆంధ్రప్రదేశ్ న్యాయవాది ఆర్ గంగాభవాని, ఉన్నత న్యాయస్థానాలలో మహిళా న్యాయమూర్తులు మరియు పబ్లిక్ ప్రాసిక్యూటర్లకు పదవీకాల స్థానాలతో సహా జనాభా దామాషా రిజర్వేషన్లను అమలు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ల నియామకం, బార్ కౌన్సిల్లు బార్ అసోసియేషన్ల ఎన్నికలలో మహిళా వాటాలో బహుజన కోటా తగిన ప్రాతినిధ్యం అనే అంశంపై ఇండియన్ డిఫెన్స్ అకౌంట్స్ సర్వీస్ రిటైర్డ్ అధికారి పి సత్యనారాయణ మూర్తి సందేశం ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ రేవూరి శశిరేఖ, ఐ ఎల్ పి ఎ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చిల్ల రాజేంద్రప్రసాద్, వరంగల్ జిల్లా కన్వీనర్ విలాసాగరం సురేందర్ గౌడ్, హనుమకొండ బార్ కన్వీనర్ పూసపల్లి శ్రీనివాస్, న్యాయవాదులు చింత సాంబశివరావు, సి మల్లేష్, సుందర్ రామ్, రమాదేవి, ఉమా గౌడ్, శ్రీలత, అన్నపూర్ణ, అనిత, రాధిక, సుప్రజ, సుల్తానా, పద్మ యాదవ్, సంధ్య, జయశ్రీ, రజిత, బిందు ప్రియ, మోనిక, జలజ, జి ఆర్ శ్రీనివాస్, దండు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## బాలల హక్కుల పరిరక్షణ సమిష్టి బాధ్యత

ఫిబ్రవరి 20, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (టీజీ ఎస్ సి పి సి ఆర్) సభ్యురాలు కంచర్ల వందన గౌడ్ బాలల హక్కుల పరిరక్షణ అనేది సమాజంలోని ప్రతి ఒక్కరి సమిష్టి బాధ్యత అని, ఇందుకోసం అన్ని శాఖలు సమన్వయంతో, నిరంతర కృషి చేయాలని పేర్కొన్నారు.ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యటనలో భాగంగా కమిషన్ బృందం శుక్రవారం హనుమకొండకు చేరుకుని, మూడు బృందాలుగా విభజించి జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో బాలల సంక్షేమం, రక్షణ చర్యల అమలు తీరును పరిశీలించింది.హనుమకొండ శ్రీనివాస నగర్లోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన సందర్భంగా గర్భిణీలు, బాలింతలు, టేక్ హోమ్ రేషన్ ( టి హెచ్ ఆర్) పొందుతున్న పిల్లలు మరియు ప్రీస్కూల్ విద్యార్థులకు అందిస్తున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు. ప్రీ స్కూల్ కార్యకలాపాలను పరిశీలించి, పిల్లలతో ముచ్చటించారు. అక్షయపాత్ర పథకం ద్వారా అందిస్తున్న భోజన నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సంబంధిత రిజిస్టర్లను పరిశీలించి నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో బాలురకు మరుగుదొడ్ల సౌకర్యం లేక ఇబ్బందులు ఎదురవుతున్నట్లు విద్యార్థులు తెలియజేయగా, అక్కడే ఉన్న జిల్లా విద్యాధికారి శ్రీ గిరిరాజు గౌడ్ తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఇటీవల జరిగిన ఘటన నేపథ్యంలో మడికొండ తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను సందర్శించి బాలికలతో మాట్లాడారు. సమస్యలకు దారి తీసిన పరిస్థితులను సమగ్రంగా తెలుసుకుని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన నివారణ చర్యలు తీసుకోవాలని యాక్టింగ్ ప్రిన్సిపాల్ను ఆదేశించారు. గుర్తించిన అంశాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు ప్రారంభించామని తెలిపారు. మడికొండ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో జరిగిన సంఘటన ప్రధాన ఎజెండా కమిషన్ పర్యటించిందని అన్నారు.వందన గౌడ్ రాష్ట్రవ్యాప్తంగా అన్ని విద్యాసంస్థలు మరియు బాలల సంరక్షణ సంస్థల్లో సురక్షిత, బాలహిత, సమగ్ర వాతావరణం నెలకొల్పేందుకు కమిషన్ కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు.సందర్శనలో భాగంగా హనుమకొండ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిని డిఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య తో కలిసి నవజాత శిశువుల ఆరోగ్య సంరక్షణ గురించి, కాంప్రహెన్సివ్ లాక్టేషన్ మేనేజ్మెంట్ సెంటర్ (సిఎల్ఎంసి) సేవలను అడిగి తెలుసుకొన్నారుకాగా కమిషన్ సభ్యుల వెంట జిల్లా సంక్షేమ అధికారి ఎం విశ్వజ, డెమో అశోక్ రెడ్డి, ఇంచార్జి డిసిపివో ఎస్ ప్రవీణ్ కుమార్, ఎఫ్ఆర్వో రవికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ద్విచక్ర వాహనాల దొంగల అరెస్ట్ 14 ద్విచక్ర వాహనాలు స్వాధీనం

భీమదేవరపల్లి/ఎల్కతుర్తి: ఫిబ్రవరి 20 ( ప్రభాత వార్త)



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు మైనర్లతో సహా ఐదుగురు సభ్యుల ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు ఐదుగురు సభ్యుల ముఠాను ఎల్కతుర్తి సిఐ పులి రమేష్ మీడియా ముందు ప్రవేశపెట్టి వివరాలు వెల్లడించారు. నిందితులు ముఠాగా ఏర్పడి వరంగల్ కమిషనరేట్ పరిధిలోని హనుమకొండ, ఎల్కతుర్తి, కరీంనగర్ జిల్లాలోని హుజురాబాద్, జమ్మికుంట పరిసర ప్రాంతాలలో హ్యాండిల్ లాక్ వేయని ద్విచక్ర వాహనాల చోరికి పాల్పడుతున్నట్లు గుర్తించామన్నారు. నిందితుల వద్ద నుండి సుమారు 4 లక్షల 69 వేల రూపాయల విలువగల 14 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలియజేశారు. నిందితులు హనుమకొండలోని పలు కాలనీ లలో నివాసం ఉంటూ తరచుగా కలుసుకొని స్నేహితులుగా ఏర్పడి సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ద్విచక్ర వాహనాల చోరీకి పాల్పడే వారన్నారు. ద్విచక్ర వాహనదారులు వాహనాలు పార్కింగ్ చేసే సమయంలో హ్యాండిల్ లాక్ తప్పనిసరిగా వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి ఎస్ఐ ప్రవీణ్, ఏఎస్ఐలు, బక్కయ్య, విఠల్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ముల్కనూర్ లో మెగా వైద్య శిబిరం

భీమదేవరపల్లి: ఫిబ్రవరి 20(ప్రభాతవార్త)

మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ సూచనలతో శనివారం రోజున హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ మోడల్ స్కూల్ లో ఉచిత మెగా వైద్య శిబిరము నిర్వహిస్తున్నట్లు హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్ ఏ. అప్పయ్య తెలియజేశారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఈ శిబిరం నిర్వహించబడుతుందని, ఈ శిబిరంలో జనగామ ప్రభుత్వ వైద్య కళాశాల నుండి ఎనిమిది విభాగముల స్పెషలిస్ట్ వైద్యులు జనరల్ మెడిసిన్, ఎముకల వైద్య నిపుణులు, స్త్రీ వైద్య నిపుణులు, చర్మ వైద్య నిపుణులు, కంటి వైద్య నిపుణులు, చెవి ముక్కు గొంతు, పిల్లల వైద్య నిపుణులు, శస్త్ర చికిత్స నిపుణులు సేవలందిస్తారని తెలిపారు. ఉచితంగా అవసరమైన మందులు, పరీక్షలు చేయడం జరుగుతుందన్నారు. మండలంలోని ప్రజలు ఈ వైద్య శిబిరంలో లభించే సేవలను వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు జోష్ణ, రెహమాన్, రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ గౌడ్ , కాంగ్రెస్ నాయకులు ఊస కోయిల ప్రకాష్, జక్కుల అనిల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## చెంతనే చెక్డ్యామ్ ఉన్నా తీరని రైతుల గోడు

**ముందుగానే ఎండిపోయిన చెక్డ్యామ్పడిపోయిన భూగర్భ జలాలు, అడుగంటిన బోర్లువాడిపోతున్న పంట పొలాలునీటిని విడుదల చేసి ఆదుకోవాలంటున్న రైతులు**

మోత్కూర్ ఫిబ్రవరి 20 ప్రభాతవార్త;

మోత్కూర్ మండలంలోని బిక్కెరి వాగుపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్న మోత్కూర్, కొండగడప, సదర్శాపురం రైతులు ఎండిన పంట పొలాలను చూస్తూ కన్నీరు మున్నీరవుతున్నారు. గంధమల్ల చెరువు నుండి నీటిని విడుదల చేస్తే గాని పంటలు చేతికి అందని పరిస్థితిలు నెలకొన్నాయి. బికేరు వాగుపై నిర్మించిన చెక్డ్యామ్లు పంట పొలాలకు సమృద్ధిగా నీరు అందిస్తాయని ఆశించిన రైతులకు ఆ నిర్మాణాలు నేడు నీరు లేక వెలవెలబోతున్నాయి. సదర్ షాపూర్ గ్రామంలో శాస్త్రీయత లోపించిన నిర్మాణమో లేక పర్యవేక్షణ కరువైన నాణ్యత లోపమో కానీ, చెక్డ్యామ్ క్రింది భాగం నుండి నీరు లీక్ అయిపోతుండటంతో డ్యామ్లో చుక్క నీరు లేకుండా పోయింది.అ

# రైతు సంక్షేమమే ధ్యేయం

## ఆకేరు వాగు చెక్ డ్యామ్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

వర్ధన్నపేట/ఫిబ్రవరి 20 ప్రభాత వార్త

వర్ధన్నపేట మండలం ఇల్లంద శివారు ఆకేరు వాగుపై సాగునీటి కష్టాలను తీర్చేందుకు ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టింది. సుమారు రూ. 65 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన చెక్ డ్యామ్ నిర్మాణ, మరమ్మత్తు పనులను వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు శుక్రవారం పరిశీలించి



నాణ్యతతో కూడిన పనులు చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణంలో ఎక్కడా రాజీ పడకుండా నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, వర్షాకాలం లోపు పనులను పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. చెక్ డ్యామ్ తో అకేరు పరివాహక ప్రాంతంలోని గ్రామాల్లో భూగర్భ జలమట్టం గణనీయంగా పెరుగుతుందని వందలాది ఎకరాలకు సాగునీరు అందడమే కాకుండా, వేసవిలో పశువుల తాగునీటి సమస్య కూడా తీరుతుందని తెలిపారు. గత పదేళ్లలో ఆకేరు వాగు అభివృద్ధిని విస్మరించారని, తమ ప్రభుత్వం రాగానే ప్రత్యేక దృష్టి సారించి నిధులు మంజూరు చేశామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చూడడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని నియోజకవర్గంలోని పెండింగ్ ప్రాజెక్టులన్నింటినీ ఒక్కొక్కటిగా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, నీటిపారుదల శాఖ అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# వర్ధన్నపేట మున్సిపాలిటీలో కొలవు దీరిన పాలకవర్గం

## చైర్మన్, వైస్ చైర్ పర్సన్ ల పదవీ బాధ్యతల స్వీకారం

## ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

వర్ధన్నపేట/ఫిబ్రవరి 20 ప్రభాత వార్త



వర్ధన్నపేట మున్సిపాలిటీ నూతన పాలకవర్గం కొలువుదీరింది. మున్సిపల్ చైర్మన్‌గా పాలకుర్తి సారంగపాణి, వైస్ చైర్మన్‌గా నేతావత్ శిభారాణి-రాజేందర్ శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ వేడుకకు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు ముఖ్య అతిథిగా పాల్గొని ఎమ్మెల్యే నాగరాజు నూతన చైర్మన్, వైస్ చైర్మన్‌ల చేత బాధ్యతలు స్వీకరింపజేసి, వారిని శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. బాధ్యతల స్వీకారానికి ముందు చైర్మన్, వైస్ ఛైర్ పర్సన్ , కౌన్సిలర్లు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్ధన్నపేట పట్టణాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఆయన మరికొన్ని పట్టణ సమగ్ర అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదలకు పెద్దపీట వేయాలని, ప్రజల భాగస్వామ్యంతో పారదర్శకమైన, సమర్థవంతమైన పాలన అందించాలని తెలిపారు. కౌన్సిలర్లు, అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడంలో ముందుండాలని అన్నారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే నాగరాజు, సహకరించిన కౌన్సిలర్లకు చైర్మన్ పాలకుర్తి సారంగపాణి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, నాయకులు బెజ్జం పాపారావు, మైస సురేష్, ఎద్దు సత్య నారాయణ, కౌన్సిలర్లు నూనవత్ కమిలి, మాలోత్ దేవేందర్, చిలువేరు రమ, తుమ్మల అరుణ, తిరుపెల్లి వాణి, పట్టణ అధ్యక్షుడు మైస సురేష్, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



# మహిళా సాధికారతకు నిదర్శనం వర్ధన్నపేట మున్సిపాలిటీలో

## వైస్ చైర్ పర్సన్‌గా బాధ్యతలు చేపట్టిన నేతావత్ శిభారాణి

## ప్రత్యేక క్యాబిన్ కేటాయింపుపై హర్షం

వర్ధన్నపేట/ఫిబ్రవరి 20 ప్రభాత వార్త




రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందనడానికి వర్ధన్నపేట మున్సిపాలిటీ వేదికైంది. మహిళా సంక్షేమమే ధ్యేయంగా సాగుతున్న ప్రభుత్వ పాలనలో, స్థానిక సంస్థల్లో మహిళా ప్రతినిధులకు సముచిత గౌరవం లభిస్తోంది. దీనికి నిదర్శనంగా, నూతనంగా ఎన్నికైన వైస్ చైర్ పర్సన్ నేతావత్ శిభారాణి రాజేందర్ మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక క్యాబిన్‌ను కేటాయించడం విశేషం. శుక్రవారం ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు సమక్షంలో శిభారాణి పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమెను శాలువాతో సన్మానించి, ఆప్యాయంగా ఆశీర్వదించిన ఎమ్మెల్యే, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పాలన సాగించాలని సూచించారు.

**మహిళలకు పెద్దపీట. ఆదర్శవంతమైన నిర్ణయం**

సాధారణంగా మున్సిపాలిటీల్లో వైస్ చైర్ పర్సన్లకు ప్రత్యేక ప్రాధాన్యత తక్కువగా ఉంటుందనే అపవాదును చెరిపివేస్తూ, శిభారాణి కి ప్రత్యేక క్యాబిన్ ఏర్పాటు చేయడం చర్చనీయాంశమైంది. ఇది కేవలం ఒక గది కేటాయింపు మాత్రమే కాదు, మహిళా ప్రజాప్రతినిధులకు ప్రభుత్వం ఇస్తున్న గౌరవానికి మరియు అధికారానికి ప్రతీకగా ప్రజలు భావిస్తున్నారు. ఈ నిర్ణయం పట్ల పట్టణంలోని మహిళలు, సామాన్య ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**ప్రభుత్వంపై పెరుగుతున్న నమ్మకం**

మహిళా ప్రజాప్రతినిధులు తమ విధులను నిర్భయంగా, స్వతంత్రంగా నిర్వహించేందుకు ఇలాంటి వసతులు ఎంతో దోహదపడతాయి. మహిళల సమస్యలు వినడానికి, వారి కోసం పనిచేయడానికి ఒక మహిళా నాయకురాలికి ప్రత్యేక హోదా కల్పించడం శుభపరిణామం అని స్థానిక మహిళలు అభిప్రాయపడుతున్నారు. దీనివల్ల ప్రభుత్వ పాలక వర్గంపై ప్రజల్లో విశ్వాసం మరింత బలపడుతుంది. ఎమ్మెల్యే

**ఆత్మీయ ఆశీర్వచనం.**

బాధ్యతలు స్వీకరించిన అనంతరం శిభారాణి ని ఆశీర్వదించిన ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి. అభివృద్ధిలో భాగస్వాములు కావాలి. ప్రజల కోసం నిరంతరం శ్రమించే నాయకత్వాన్ని మేం ఎప్పుడూ ప్రోత్సహిస్తాం అని పేర్కొన్నారు. మహిళా సాధికారతకు నిలువుటద్దంగా నిలుస్తున్న ఈ పరిణామం, వర్ధన్నపేట మున్సిపాలిటీలో నూతన అధ్యాయానికి నాంది పలికినట్లయింది. చైర్మన్ పాలకుర్తి సారంగపాణి , యువ నేత శిభారాణి రాజేందర్ గార్ల నాయకత్వంలో పట్టణం మరింత అభివృద్ధి చెందుతుందని ధీమా వ్యక్తం చేశారు.

వరంగల్ వార్త

# కొమ్మాల జాతరలో సైకిల్ స్టాండ్ వేలంపాట

గీసుగొండ ప్రభాతవార్త

కొమ్మాల గ్రామ ప్రజలకు తెలియజేయునది సైకిల్ స్టాండ్ వేలంపాట కొన్ని అనివార్య కారణాల వల్ల తేదీ.21.02.26 రోజున ఉదయం 10 గంటలకు నిర్వహించుటకు వాయిదా పడినది. ఈరోజు 5 గంటల వరకు డిపాజిట్స్ తీసుకొనబడును .కావున ఇట్టి విషయాన్ని డిపాజిట్ దారులు గ్రామ ప్రజలు గమనించ గలరని కొమ్మాల పంచాయతీ కార్యదర్శి తెలియజేశారు

# అన్నపూర్ణ భోజనం కోసం ఎదురుచూపులు

వరంగల్ సిటి ఫిబ్రవరి20 ప్రభాతవార్త




నిత్యం పేదల తో కిటకిటలాడే ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఏదో ఒక సమస్యలు తలెత్తుతూనే ఉంటాయి. సిబ్బంది నిరక్ష్యమ్లో లేక అధికారుల పర్యవేక్షణ లేక పోవడమో కాని మొత్తం మీద ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స కోసం చేరుకునే రోగులు, వారితో వచ్చే బంధువులు ఇబ్బందులు పడుతున్నారు. శుక్రవారంరోజున చంద కాంతయ్య మెమోరియల్ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి వరంగల్ లో చికిత్స కోసం వచ్చిన గర్భిణీ స్త్రీలు, వారి వెంట వచ్చిన బంధువులు అన్నపూర్ణ భోజనం కోసం ఎదురు చూసారు. ప్రతి రోజు 11 నుండి12 గంటల మధ్య సమయం లో తెరిచి 5 రూపాయాల కు అన్నపూర్ణ భోజనం అందించాల్సి న అన్నపూర్ణ బోజనం కేంద్ర నిర్వాహకులు రాకపోవడం తో ఆకలి తో అలమటించారు. సికిఎం మెటర్నిటీ ప్రాంతానికి ఉదయం 11 గంటలకే భోజనం వచ్చినప్పటికి, కేంద్రాన్ని తెరిచే వారు లేక వాహనం రోడ్డుపైనే ఉండిపోయింది. దీంతో దూరప్రాంతాల నుంచి వచ్చిన గర్భిణులు, ప్రసూతి మహిళలు, బందువులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

# అనంతలక్ష్మి ఆయుర్వేద కళాశాలకు 5.18కోట్లు మంజూరు

వరంగల్ సిటి ఫిబ్రవరి20 ప్రభాతవార్త

వరంగల్ లోని అనంతలక్ష్మి ప్రభుత్వ ఆయుర్వేద వైద్య కళాశాల అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల బలోపేతానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక సహాయం అందించాయి. నేషనల్ అయూష్ మిషన్ ద్వారా భారత ప్రభుత్వం రూ. 5.18 కోట్ల నిధులను మంజూరు చేసింది. ఈ నిధులతో కళాశాలలో ఆధునిక సదుపాయాలు, విద్యార్థులకు మెరుగైన తరగతి గదులు, ప్రయోగశాలలు, ఆసుపత్రి సదుపాయాల విస్తరణ, మరియు మౌలిక వసతుల తో కూడిన అభివృద్ధి పనుల ను నెలకోల్పనున్నారు. ఈ సందర్భంగా అభివృద్ధి కమిటీ సభ్యులు డాక్టర్ బాల్నే సాంబమూర్తి మాట్లాడుతూ ఈ నిధులతో కళాశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యా వాతావరణం, ప్రాక్టికల్ శిక్షణకు మరింత అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఆయుర్వేద వైద్య రంగంలో ఉన్నత స్థాయి సేవలు అందించేందుకు ఈ అభివృద్ధి పనులు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తాయని పేర్కొన్నారు.



# మోడల్ మున్సిపాలిటీగా అభివృద్ధి చేయడమే లక్ష్యం

**- అవినీతికి ఆస్కారం లేకుండా పాలన అందించాలి**

**- ఎంపీ కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

వచ్చే ఐదేళ్లలో మనందరం కలిసి స్టేషన్‌ఘనపూర్ మున్సిపాలిటీని అభివృద్ధి చెందిన మున్సిపాలిటీగా అభివృద్ధి చేసుకుందామని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిలుపునిచ్చారు. స్టేషన్‌ఘనపూర్ మున్సిపాలిటీ మొదటి పురపాలకసంఘం సర్వసభ్య సమావేశంలో వరంగల్ ఎంపీ డాక్టర్




కడియం కావ్య , స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సమావేశంలో పట్టణ అభివృద్ధి, మౌళిక వసతులు, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, రోడ్ల అభివృద్ధి, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వంటి కీలకఅంశాలపై విస్తృతంగా చర్చించారు. మున్సిపల్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లు, అధికారులు పట్టణాభివృద్ధికి సంబంధించిన పలు ప్రతిపాదనలపై, త్రాగునీటి సరఫరా, పారిశుధ్యం సమస్యల పరిష్కారానికి పలు ప్రతిపాదనలపై చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు.

**– అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలి..: ఎంపీ కడియం కావ్య**

పార్టీలకు అతీతంగా స్టేషన్‌ఘనపూర్ మున్సిపాలిటీ అభివృద్ధే ధ్యేయంగా పని చేయాలని ఎంపీ కడియం కావ్య అన్నారు. స్టేషన్ ఘనపూర్‌ను "మోడల్ మున్సిపాలిట్టీగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో పనిచేయాలని, చేపట్టే ప్రతీఅభివృద్ధి పని భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా ఉండాలని ఆమె స్పష్టం చేశారు. ప్రజాసమస్యలను నోటి మాటగా



కాకుండా డాక్యుమెంటేషన్‌తో అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. మున్సిపాలిటీ పరిధిలోని 18ప్రధాన అంశాలపై సుదీర్ఘంగా చర్చ జరిగిందని తెలిపారు. మున్సిపాలిటీకి వచ్చిన రూ.50కోట్ల నిధులను ప్రాధాన్యత క్రమంలో వినియోగించి అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. డ్రైనేజీ సమస్యలు, అంతర్గత రోడ్ల మరమ్మతులు, వీధిదీపాల ఏర్పాటు వంటి పనులను అత్యవసరంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పారిశుధ్య పనులు నిరంతరం కొనసాగిస్తూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకోవాలని, అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపించకుండా, జాప్యం లేకుండా పనులు పూర్తి చేయాలని, వాటి పురోగతిపై క్రమం తప్పకుండా సమీక్ష నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతగా వ్యవహరించి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు.

**– మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యం..: ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

స్టేషన్‌ఘనపూర్ మున్సిపాలిటీని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే మనందరి లక్ష్యం అని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. వచ్చే ఐదేళ్లలో ప్రజలకు మెరుగైన మౌళిక సదుపాయాలు కల్పించడంతో పాటు రాష్ట్రంలోనే అభివృద్ధి చెందిన మున్సిపాలిటీగా ఏర్పాటు చేయాలని అందుకు ప్రజలు, అధికారులు సహకరించాలని తెలిపారు. ముఖ్యంగా అత్యధిక ప్రాధాన్యతగా త్రాగు నీరు, పారిశుధ్య పనులపై ఎక్కువ దృష్టి సారించాలని అన్నారు. అదేవిదంగా ప్రస్తుత అవసరాలకు అవసరమైన చర్యలు వేంటనే చేపట్టాలని ఆదేశించారు. మున్సిపాలిటీకి మంజూరైన 50కోట్ల పనులకు సంబందించి మార్చి మొదటి వారం నాటికి అన్ని అనుమతులు తీసుకొని టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభించాలని తెలిపారు. వార్డు కౌన్సిలర్లు మీమీ వార్డులలో క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించి 50లక్షల రూపాయల ప్రతిపాదనలు సిద్ధం చేయాలని పేర్కొన్నారు. అలాగే వార్డుకు 30ఇందిరమ్మ ఇళ్ల



లబ్ధిదారులను గుర్తించి జాబితా తయారు చేయాలని తెలిపారు.

**– అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తిచేయాలి..: జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా**

మున్సిపాలిటీకి కేటాయించిన 50కోట్ల అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టడంతోపాటు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. వార్డులలో అన్నిపనులు ఒకేసారి చేపట్టలేమని, అలా చేస్తే ఏ పనిని కూడా పూర్తి చేయలేమన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి ప్రణాళిక ప్రకారం పనులు చేపట్టాలని తెలిపారు. అభివృద్ధి పనులలో జాప్యం లేకుండా చూసుకోవాలని, వార్డు కౌన్సిలర్లు, అధికారులు బాధ్యతయుతంగా పనిచేస్తూ త్రాగునీరు, పారిశుధ్య పనులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అభివృద్ధి పనులతో పాటు సంక్షేమ కార్యక్రమాల అమలు పై కూడా దృష్టి సారించాలని తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్, ఆర్డీఓ వెంకన్న, మున్సిపల్ కమిషనర్ రాధాకృష్ణ, మున్సిపల్ చైర్మన్ వినయ్, వైస్ చైర్మన్, వార్డు కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వ్యవసాయ యాంత్రీకరణకు ప్రభుత్వాల ప్రోత్సాహం

**- రైతులు సద్వినియోగం చేసుకోవాలి**

**- ఎంపీ కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

వ్యవసాయ యాంత్రీకరణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సాహం అందిస్తున్నాయని, దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ ఎంపీ కడియం కావ్య, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. స్టేషన్‌ఘనపూర్ పట్టణకేంద్రంలోని రైతు వేదికలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో సబ్సిడీపై వ్యవసాయ పనిముట్ల పంపిణీ కార్యక్రమానికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గం జనగామ జిల్లా పరిధిలోని ఐదు మండలాల నుండి 30మంది లబ్ధిదారులకు సబ్సిడీపై రోటవెటర్స్, బేయిలర్స్ వంటి వ్యవసాయ పనిముట్లను లబ్ధిదారులకు పంపిణి చేశారు. అలాగే డిఆర్‌డిఏ ఆధ్వర్యంలో మహిళా సంఘాలకు సబ్సిడీపై అందించిన చేపల విక్రయ మొబైల్ వ్యాన్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ రైతులపై ఆర్థికభారం తగ్గించడమే ప్రభుత్వాల ప్రధాన లక్ష్యమని స్పష్టంచేశారు. కార్యక్రమంలో గ్రామాల నుంచి ఎంపికైన



30మంది లబ్ధిదారులకు వ్యవసాయ పనిముట్లు అందచేయడం జరిగిందని, అర్హులైన లబ్ధిదారులకు 15రోజుల్లో పనిముట్లు అందచేయాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా సెల్ఫ్‌హెల్ప్, రైతుసంఘాల ద్వారా ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నామని ఎంపీ పేర్కొన్నారు. రైతులు ఆధునిక పరికరాలను వినియోగించుకొని దిగుబడులు పెంచుకోవాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ యాంత్రీకరణ పద్ధతులను రైతులు పాటించాలని, ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే మొదటగా మన నియోజకవర్గంలోనే ఈ సబ్సిడీ వ్యవసాయ పనిముట్ల పంపిణీ చేసుకుంటున్నామని తెలిపారు. సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లకోసం ఇంకా దరఖాస్తు చేసుకోని రైతులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. కలెక్టర్



రిజ్వాన్‌బాషా మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 3320యూనిట్లు మంజూరయ్యాయని, అందులో స్టేషన్‌ఘన్‌ఫూర్ నియోజకవర్గంలోనే 1600యూనిట్లు మంజూరయ్యాయని తెలిపారు. మార్చిలోపు సబ్సిడీ వ్యవసాయ పనిముట్లకోసం రైతులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. డీడీ కట్టిన పదిహేను రోజుల్లో పనిముట్లు అందుతాయని తెలిపారు. పాస్‌బుక్ ఉన్న ప్రతీ రైతు విధిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని లేకపోతే ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ సబ్సిడీ పథకాలు వర్తించవని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్, ఆర్డీఓ వెంకన్న, జిల్లా వ్యవసాయశాఖ అధికారి, డిఆర్ డిఏ పీడీ వాసంతి, మండల వ్యవసాయశాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్ రాధాకృష్ణ, మున్సిపల్ చైర్మన్ వినయ్, వైస్ చైర్మన్, వార్డు కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జనగామ వార్త



# వైఎస్ జగన్ మరొకసారి ఏపీ సీఎం కావాలని వినూత్న మొక్కులు



జనగామ టౌన్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :

బచ్చన్నపేట మండలంలోని లింగంపల్లి గ్రామానికి చెందిన బొడ్డు ప్రవీణ్, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డిపై ఉన్న అభిమానాన్ని వినూత్నంగా చాటుకున్నారు. వైఎస్ జగన్ మరోసారి ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షిస్తూ తెలంగాణ వ్యాప్తంగా వంద దేవాలయాల్లో మోకాళ్లపై నడుస్తూ, ప్రతి ఆలయంలో వంద కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఈ క్రమంలో జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని ప్రముఖ దేవాలయం కొడవటూరు సిద్దేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మెట్లపై మోకాళ్ల మీద నడుస్తూ వంద కొబ్బరికాయలు కొట్టి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ "జగన్ పాలనలో రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనించిందని, మళ్లీ ఆయన ముఖ్యమంత్రి కావాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను" అని తెలిపారు. బొడ్డు ప్రవీణ్ చేసిన ఈ వినూత్న కార్యక్రమం రాజకీయ వర్గాల్లోనూ, భక్తుల్లోనూ ఆసక్తిని రేకెత్తించింది. అభిమానానికి ఇది అరుదైన ఉదాహరణగా నిలిచింది.

# గిరిజన సంక్షేమ ఉపాధ్యాయసంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :

ప్రభుత్వ గిరిజన బాలికలఆశ్రమ పాఠశాల స్టేషన్‌ఘన్‌పూర్‌లో జరిగిన కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరావత్ రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.సురేందర్ రెడ్డి, బి వాసుతో కలిసి శుక్రవారం క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన సంక్షేమశాఖలో పనిచేస్తున్న సిఆర్‌టి టీచర్లను రెగ్యులర్ చేస్తూ, వారికి బేసిక్ పే అమలు చేయాలని, రెగ్యులర్ ఉపాధ్యాయులతో పాటు హెల్త్‌కార్డును అమలు చేయాలని, గిరిజన సంక్షేమశాఖ ఎడ్యుకేషన్ వింగ్లో నడపబడుతున్న డీఎడ్ బిఎడ్ పిటిసి లలో ఉన్న ప్రిన్సిపాల్, లెక్చరర్ పోస్టులను అర్హులైన గిరిజన సంక్షేమశాఖలో పనిచేస్తున్న ఉపాధ్యాయులతో నింపాలని, కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలో అన్ని పోస్టులను మంజూరు చేస్తూ ఆ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై త్వరలో గిరిజన సంక్షేమశాఖ మంత్రితోపాటు ముఖ్యమంత్రిని కలవనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఆర్టి సంఘ నాయకులు పార్వతిబాయ్, మాన్య, మల్లు, పాఠశాల ఉపాధ్యాయులు, సంఘం నాయకులు బి. దశరథ్.సుజాత, కల్పన, సునీత పాల్గొన్నారు.

# బంజారాలకు రిజర్వేషన్ కల్పించిందే కాంగ్రెస్ పార్టీ

## -ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

బంజారా బిడ్డలకు రిజర్వేషన్ కల్పించిందే కాంగ్రెస్ పార్టీ అని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. శుక్రవారం నర్సంపేట పట్టణంలోని సంత్ సేవాలాల్ మహరాజ్ ఆలయ ఆవరణలో నిర్వహించిన సేవాలాల్ జయంతి వేడుకులకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దొంతితో పాటు జిల్లా కలెక్టర్ సత్యశారద హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వర్గీయ



ప్రధాని ఇందిరాగాంధీ బంజారా బిడ్డలను ఎస్టీ జాబితాలో చేర్చి వారి జీవితాల్లో వెలుగులు నింపింది అని అన్నారు. నూతనంగా ఎన్నికైన గిరిజన సర్పంచులు, కౌన్సిలర్లకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు శుభాకాంక్షలుతెలియచేసారు, సేవాలాల్ మహరాజ్ ను స్పూర్తిగా తీసుకొని రాజకీయాల్లో మరింత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గిరిజనుల సంక్షేమానికి అనేక పథకాలను ఇప్పటికే ప్రవేశ పెట్టామని, 3500 ఇందిరమ్మ ఇండ్లు గాక నియోజకవర్గంలో ఎస్టీలకు ప్రత్యేకంగా మరో 250 ఇండ్లు అందించామని అన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్పర్సన్ పెండెంలక్ష్మిరామానంద్, ఆర్డీఓ ఉమారాణి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి నారాయణ రెడ్డి, సేవాలాల్ ఉత్సవ సమితి చైర్మెన్ గోపాల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలి

## -జిల్లా కలెక్టర్ సత్యశారద

దుగ్గొండి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

రాభోయే వార్షిక పరీక్షల్లో విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంపొందించాలని జిల్లా కలెక్టర్ సత్యశారద అన్నారు. మండల కేంద్రంలోని టిఎంసి జడ్పిహెచ్ఎస్ పాఠశాలను శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిఎంసీ పథకం క్రింద మంజూరైన నిధుల గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో మౌళిక వసతుల అభివృద్ధిని పరిశీలించారు. తరగతి గదులకు వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. మరుగుదొడ్లు, త్రాగునీటి వసతులను పరిశీలించారు. పీఎంసీ పథకం లక్ష్యాలకు అనుగుణంగా పాఠశాలలో విద్యార్థులకు ఉత్తమ విద్య వాతావరణం కల్పించాలన్నారు. నూతనంగా నిర్మించిన వంటశాలను పూర్తిగా శుభ్రపరిచి వినియోగంలోకి





తీసుకురావాలన్నారు. సైన్స్ ల్యాబ్‌కు ర్యాంప్ నిర్మించి దివ్యాంగ విద్యార్థులకు సౌకర్యం కల్పించాలన్నారు. పాఠశాలలో అన్ని కిటికీలకు మెస్‌డోర్స్ అమర్చాలన్నారు. గ్రంధాలయంలో పుస్తకాలను క్రమబద్ధంగా అమర్చి విద్యార్థుల్లో పటనాశక్తిని పెంపొందించాలన్నారు. విద్యార్థులకు సైన్స్ ల్యాబ్ ఏటీఎల్ ల్యాబ్‌ను సమర్ధవంతంగా నిర్వహిస్తూ శాస్త్రీయ దృక్పథాన్ని అభివృద్ధి చేయాలన్నారు. విద్యార్థులకు క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించాలన్నారు. పాఠశాల ప్రాంగణంలోని చెట్లకు పేర్లుపెట్టి పీఆర్ కోడ్‌లతో లేబుల్ చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌళిక సదుపాయాలు, పరిశుభ్రత నాణ్యమైన విద్యను బలోపేతం చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేవిధంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో లెక్కల అరుందతి, మండల విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయులు ఎలుగొండ రామస్వామి, డిప్యూటి తహసీల్దార్ ఉమారాణి, పీడీ ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మస్థైర్యాన్ని పెంచుకొని పరీక్షలకు సిద్ధం కావాలి

చెన్నారావుపేట, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున బాలికలు ఆత్మస్థైర్యాన్ని మరింత పెంచుకొని మెరుగైన ఫలితాలు సాధించాలని తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ ఎస్‌సిపిసి ఆర్ సభ్యులు చందన సరితలు అన్నారు. చెన్నారావుపేట మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల గురుకులన్నీ శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా గురుకులంలోని డైనింగ్ హాల్ కిచెన్ షెడ్ షోరూం తర్వాత గదులును పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడు తూ బాల్యవివాహాల పైన,



అలాగే బాల్య వివాహం చేసుకోవడం వల్ల వచ్చే నష్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థుల బాగోగులను అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి ఉత్తమ ఫలితాలను సాధించాలని విద్యార్థులకు ప్రేరణ కల్పించారు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం విద్యార్థులకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ రైట్స్ కమిషన్ బృందం తో పాటు జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్ పర్సన్ వసుధ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సాంబశివరావు, బాలల సంక్షేమ సమితి సభ్యులు షాహిదా బేగం సంపత్, సుజాత, మధు, సిడిపిఓ విద్య, డిసిపిఓ చెన్నారావుపేట ఎంఈఓ బైరి సరళ, నర్సంపేట ఎంఈఓ కొర్ర సారయ్య, కస్తూరిబా పాఠశాల స్పెషల్ ఆఫీసర్ మెట్టుపల్లి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించడమే ప్రభుత్వ లక్ష్యం

చెన్నారావుపేట, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో ఎమ్మెల్యే శుక్రవారం పర్యటించారు. సీడీఎఫ్ నిధుల నుండి రూ.10లక్షలతో నిర్మించే డ్వాక్రా మహిళ కమ్యూనిటీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అలాగే కొన్ని సంవత్సరాలుగా మూతపడి తిరిగి మరమ్మత్తులు చేసిన వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం మంజూరి చేసిన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తికావడంతో తేజావత్ భవాని భద్రు దంపతుల ఇంటికి వెళ్లి నూతన గృహాన్ని ప్రారంభించారు. ముందుగా గ్రామంలో ఎమ్మెల్యేకు మహిళలు కార్యకర్తలు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి తగిన ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఇప్పటికే మహాలక్ష్మి, గృహ జ్యోతితో పాటు మహిళలందరికి వడ్డీలేని రుణాలు అందిస్తున్నామన్నారు. గ్రామంలో చేపట్టిన మహిళ భవన నిర్మాణం త్వరగా పూర్తి చేయాలన్నారు. అలాగే మినరల్ వాటర్ ప్లాంట్‌ను గ్రామస్తులు పొదుపుగా వాడుకొని వినియోగించుకోవాలన్నారు. గ్రామాభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుందన్నారు. అలాగే పేదోడి సొంతింటి కళ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సాకారం అవుతుందన్నారు. గత ప్రభుత్వం ఇండ్ల మంజూరిని పట్టించుకోలేదన్నారు. రానున్న రోజుల్లో అర్హులైన వారికి మరిన్ని ఇండ్లు మంజూరి



చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూక్య బుజ్జి సురేష్, తహసీల్దార్ అబీద్‌అలీ, ఎంపిడివో వెంకటసాయిశివానంద్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సిద్దెన రమేష్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు పార్వతమ్మ, మాజీ ఎంపిపి వీరారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్లు వెంకటరెడ్డి, రమేష్, ఏపీఎం తిలక్, మాజీ సర్పంచ్ పావని, ఉపసర్పంచ్ కక్కెర్ల రజిత శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు హరీష్, గ్రామ మహిళా సంఘం అధ్యక్షురాలు సరస్వతి, గ్రామ పార్టీ అధ్యక్షుడు పులుచేరు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.




## బాలాజీ నర్సింగ్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు




నర్సంపేట, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

స్థానిక లక్నెపల్లి శివారులోని బాలాజీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ నర్సింగ్ కళాశాలలో శుక్రవారం ఫ్రెషర్స్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా.ఏ.రాజేంద్రప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణ పట్టుదల నిరంతర కృషి ఉంటే విజయం తప్పక సాధిసానతరని విద్యార్థుల లక్ష్య సాధనకై బాలాజీ నర్సింగ్ కళాశాల ఎల్లప్పుడు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ డా.వనజరెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ డా.వి.నారాయణ, ప్రిన్సిపాల్ ఎం.భానురేఖ, సెక్రటరి డా.రాజేశ్వర్‌రెడ్డి, ఏఎస్‌వో సురేష్, నర్సింగ్ కళాశాల అధ్యాపకులు స్వర్ణలత, అనూష, ప్రియాంక, కావ్యాంజలి, పూజ, మేఘన తదితరులు పాల్గొన్నారు.

## చైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టిన లక్ష్మీరామానంద్

నర్సంపేట, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త



నర్సంపేట మున్సిపాలిటీ చైర్ పర్సన్‌గా పెండెం లక్ష్మిరామానంద్, వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తాలు శుక్రవారం పదవి బాధ్యతలను చేపట్టారు. నర్సంపేట మున్సిపల్ కార్యాలయంలో వేద పండితుల మధ్య పూజ కార్యక్రమాలు నిర్వహించి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి సహకారంతో నర్సంపేట పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళతామని అన్నారు. ఎలాంటి బెషజలం లేకుండా నర్సంపేట మున్సిపాలిటీలోని 30 వార్డులకు అన్ని రకాలుగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందిస్తామని తెలియచేశారు. నర్సంపేట మున్సిపాలిటీ ఛైర్పర్సన్ గా బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా నర్సంపేట పట్టణ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియచేశారు.

## ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్



నర్సంపేట, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

నర్సంపేట మున్సిపాలిటీకి చెందిన 19వ వార్డు వాస్తవ్యులు మార్కండేయ కాలనీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ పనులను చేపట్టి శుక్రవారం ప్రారంభోత్సవం చేసుకుంటున్న లబ్ధిదారులు కొంగ రజితరాజు దంపతుల ఆహ్వాన మేరకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన నర్సంపేట మున్సిపాలిటీ చైర్ పర్సన్ పెండెం లక్ష్మిరామానంద్ రిబ్బన్ కట్ చేసి నూతన ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించారు. అనంతరం రజితరాజు దంపతులు మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం లక్ష్మిన్మరామానంద్‌ని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో 19వ వార్డు కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, 4వ వార్డు కౌన్సిలర్ బీరం భరత్ రెడ్డి, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, 18వ వార్డు ఇంచార్జ్ లాక్కార్స్ రమేష్, పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్, దేవోజ్ హేమంత్, తదితరులు పాల్గొన్నారు.

# భూసేకరణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:**

ఐడిఓసి కార్యాలయంలో గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే పనులకు భూ సేకరణపై రెవెన్యూ, గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే అధికారులతోశుక్రవారం జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ ప్రాజెక్టు ద్వారా జిల్లాకు రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు పారిశ్రామిక అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. భూసేకరణ ప్రక్రియలో ఎటువంటి ఆలస్యం లేకుండా, భూ యజమానులకు చట్టబద్ధంగా పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ, నేషనల్ హైవే, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్దేశిత గడువులోపు భూసేకరణ పూర్తి చేయాలని ఆదేశించారు. భూ యజమానులతో చర్చలు జరిపి వారి సందేహాలను నివృత్తి చేయాలని, పారదర్శకంగా ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. ప్రాజెక్టు అమలులో ప్రజల సహకారం కీలకమని, అధికారులు ప్రజలతో సానుకూలంగా వ్యవహరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డిఓ హరికృష్ణ, గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే పిఓ తదితరులు పాల్గొన్నారు.

## భారత వాయుసేన అగ్నివీర్ వాయు ఓపెన్ రిక్రూట్‌మెంట్ ర్యాలీ-2026 పోస్టర్ ఆవిష్కరణ చేసిన అడిషనల్ కలెక్టర్

**భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:**

భారత వాయిసేన ఆధ్వర్యంలో నిర్వహించనున్న అగ్నివీర్ వాయు ఓపెన్ రిక్రూట్‌మెంట్ ర్యాలీ-2026 పోస్టర్‌ను శుక్రవారం ఆయన చాంబర్ లో అడిషనల్ కలెక్టర్ పి. అశోక్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ, దేశ సేవకు అంకితభావంతో ఉన్న యువతకు భారత వాయుసేనలో చేరడం ఒక గొప్ప అవకాశం అని పేర్కొన్నారు. మన రాష్ట్రానికి చెందిన యువత ఈ అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అధిక సంఖ్యలో వాయుసేనలో చేరి దేశ రక్షణలో భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షి ంచారు. క్రమశిక్షణ, నైపుణ్యం, దేశభక్తి లక్షణాలను పెంపొందించుకునే ఉత్తమ వేదికగా అగ్నివీర్ వాయు సేవ నిలుస్తుందని తెలిపారు. యువత శారీరక దారుఢ్యం, విద్యార్హతలు, అర్హత ప్రమాణాలపై అవగాహన పెంపొందించుకొని ముందుగానే సన్నద్ధం కావాలని సూచించారు. ప్రభుత్వం యువతకు అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రతి అర్హ అభ్యర్థి వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ ఆర్మీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎల్. మహిపాల్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి కె. ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ బాల్ బ్యాడ్మింటన్ క్రీడలో బంగారు పతకం సాధించిన క్రీడాకారుడికి ఘన స్వాగతం

**బయ్యారం, ప్రభాతవార్త, ఫిబ్రవరి 20.**



బయ్యారం మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు బయ్యా నవీన్ ఇడోనేషియా దేశం బాలిలో జరిగిన అంతర్జాతీయ బాల్ బ్యాడ్మింటన్ క్రీడల్లో భారత దేశం తరపున పాల్గొని బంగారు పతకం సాధించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఉప్పలపాడు గ్రామంలో నవీన్ కు సొసైటీ మాజీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మూల మధుకర్ రెడ్డి మాట్లాడుతూ బయ్య నవీన్ సాదించిన విజయం దేశంలోనీ క్రీడాకారులకు, యువతకు ఆదర్శమని అన్నారు. కష్టపడి సాధన చేస్తే అంతర్జాతీయ స్థాయిలో రాణించవచ్చని నవీవ్ నిరూపించారని ప్రశంసించారు. మండలంలో యువ క్రీడాకారులు బయ్య నవీన్ ను ఆదర్శంగా తీసుకొని క్రీడల్లో రాణించాలనీ ఆకాంక్షి ంచారు. ఈ సందర్బంగా బయ్యా నవీవ్ నీ శాలువాతో ఘనంగా సన్మానించారు. సర్పంచులు, ఉపసర్పంచ్ లు, యువత, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**జిల్లా వైద్య అధికారులతో సమీక్ష సమావేశం**



**భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:**

ఐడిఓసి కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో వైద్య ఆరోగ్యశాఖ, టీజీ ఎమ్ ఐ డి సి అధికారులు, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులతో కలిసి జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో కొనసాగుతున్న వైద్య సేవలు, సిటీ స్కాన్, ఎమ్మార్ఐ, డయాలసిస్ సెంటర్ ఏర్పాటు, నూతనంగా నిర్మిస్తున్న నాలుగో అంతస్తు పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో జరుగుతున్నిర్మాణ పనులు, ఎమ్మార్ఐ, సిటీ స్కాన్, డయాలసిస్ సెంటర్ పై కలెక్టర్ సమీజిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఆస్పత్రికి వచ్చే ప్రతి రోగికి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. నూతనంగా నిర్మిస్తున్న నాలుగో అంతస్తు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, సీలింగ్, ఎలక్ట్రికల్, ప్లంబింగ్, ఏసీ ఫిట్టింగ్, తలుపులు, కిటికీలు తదితర సివిల్ పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలని ఆదేశించారు. ఎమ్మార్ఐ యంత్రం ఏర్పాటు కోసం అవసరమైన సీలింగ్, ఏసీ ఫిట్టింగ్, విద్యుత్ సరఫరా, కంప్యూటర్ మార్పులు తదితర పనులను పూర్తి చేసి నిర్ణీత గడువులోగా ఏర్పాటు చేయాలని తెలిపారు. సిటీ స్కాన్ యంత్రం ప్రారంభమైనప్పటికీ టెక్నీషియన్ కొరత కారణంగా సేవలు అందుబాటులోకి రాలేదని, వాకింగ్ ఇంటర్వ్యూల ద్వారా సిటీ స్కాన్ టెక్నీషియన్ నియామకం చేపట్టి త్వరితగతిన సేవలను ప్రారంభించాలని సూచించారు. ఆసుపత్రి ఆవరణలో ఖాళీగా ఉన్న డైస్ భవనంలో ఆప్తాల్మాలజీ, సైకియాట్రీ, ఫిజియోథెరపీ, డెంటల్ ఓపీలు ప్రారంభించి రోగులకు సేవలు అందించాలని ఆదేశించారు. జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి 5 పడకల డయాలసిస్ సెంటర్ మంజూరైన నేపథ్యంలో గదులను గుర్తించి నీటి, విద్యుత్, ఏసీ తదితర సౌకర్యాలతో నూతన డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేసి త్వరలోనే అందుబాటులోకి తీసుకురావాలని పేర్కొన్నారు. ఆసుపత్రి ప్రాంగణంలో పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, నాలుగు దిక్కుల చెత్త డబ్బాలను ఏర్పాటు చేసి చెత్తను సరైన విధంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే ఆస్పత్రికి మూడు వైపులా ఉన్న గేట్ల వద్ద క్యాటిల్ ట్రాప్‌లు ఏర్పాటు చేసి పందులు, కుక్కలు సంచరించకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. రోగులకు నాణ్యమైన వైద్య సేవలతో పాటు పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించడం అత్యంత ముఖ్యమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్, ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ వెంకటరత్నం, టీజీ ఎమ్ ఐ డి సి ఇంజినీర్ రవి కిరణ్, మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీధర్ రావు పాల్గొన్నారు..

## జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## వెలుగులోకి వచ్చిన బాల్య వివాహం

**టేకుమట్ల ఫిబ్రవరి 26 ప్రభాతవార్త**



టేకుమట్ల మండల లోని వెలిశాల గ్రామంలో 18 సంవత్సరాలు నిండని బాలికకు పెళ్లి చేస్తున్నట్లు సమాచారం వెలుగులోకి వచ్చినది. విషయం తెలుసుకున్న జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ సహాయ ఎన్జీవో డిస్టిక్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ తిరుపతి బృందం వెంటనే అంగన్వాడి సూపర్వైజర్ సరోజన, పోలీస్ డిపార్ట్మెంట్ వారికి సమాచారం అందించి అక్కడున్న పరిస్థితులను తెలుసుకొనగా బాలికకు 16 సంవత్సరాలు ఉన్నట్లుగా నిర్ధారించి వివాహాన్ని నిలిపివేస్తున్నట్లు. ఇరువైపులా కుటుంబ సభ్యులను తల్లిదండ్రులతో బాల్య వివాహాలు 2006 చట్టం ప్రకారం నేరమని ఇందుకు సహకరించిన తల్లిదండ్రులకు బంధుమిత్రులకు పెళ్లి పెద్దలకు బ్యాండ్ మేళానికి టెంట్ హౌస్ వారికి ప్రోహితులకు ప్రతి ఒక్కరికి లక్ష రూపాయల జరిమానా రెండు సంవత్సరాల జైలు శిక్ష విధించబడుతుందని బాల్య వివాహాల చట్టం గురించి కఠినమైన శిక్షల గురించి వివరించి తాత్కాలికంగా పెళ్లిని నిలిపివేయడం జరిగిందని. ఇట్టి కార్యక్రమంలో పోలీస్ డిపార్ట్మెంట్ కానిస్టేబుల్ నాగరాజ్, వెలిశాల అంగన్వాడీ టీచర్స్ సునీత, ఉమాదేవి, గ్రామపంచాయతీ కార్యదర్శి రామదాసు, సర్పంచి బొడ్డు తిరుపతి, ఉప సర్పంచ్ స్వామి రావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ మెంబర్ పర్యటన

**భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:**

భూపాలపల్లి జిల్లాలోని పలు పాఠశాలలను, మరియు హాస్పిటల్ ను విజిట్ చేయుటకు వచ్చిన అధికారి జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి ్మ మరియు జిల్లా మహిళా సంక్షేమ శాఖ అధికారి మల్లేశ్వరి పుష్పగుచ్ఛంతో స్వాగతం తెలిపారు. తదనంతరంబాలల హక్కుల కమిషన్ మెంబర్ బోర్ర వచన్ కుమార్ భూపాలపల్లి లోని మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల పాఠశాలను, అంగన్వాడి సెంటర్ ను, మైనార్టీ బాలుర పాఠశాలను, ప్రభుత్వ హాస్పిటల్ ను, సింగరేణి ఏరియా హాస్పిటల్ ను, చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ కాటారం ను సందర్శించి, బాలల భవిష్యత్తు కోసం, వారి హక్కుల కోసం ప్రతి ఒక్క డిపార్ట్మెంట్ బాధ్యతగా విధి నిర్వహించాలని, నేటి బాలలే రేపటి పౌరులుగా నవ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించి భవిష్యత్ తరాన్ని బాగు చేయాలని తెలియజేయడం జరిగింది. హాస్పటల్లో బాల రోగుల బాగోగులు తెలుసుకొని వారికి మెరుగైన వైద్యం అందించాలని డి ఎం హెచ్ వో కు సూచనలు ఇవ్వడం జరిగింది. అలాగే మైనారిటీ పాఠశాలలోనీ విద్యార్థిని విద్యార్థులకు హెల్త్ చెకప్ చేయాలని పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ కు సూచనలు ఇవ్వడం జరిగింది. అంగన్వాడిలోని పౌష్టికాహారం ప్రతి బాలలకు అందే విధంగా చూడాలని సిడిపిఓ కు మరియు సూపర్వైజర్ కు వివరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా చైల్డ్ వెల్ఫేర్ చైర్మన్. హే అనిల్ చంద్రరావు గారు, జిల్లా డిఎం అండ్ హెచ్ ఓ మధుసూదన్ సార్ గారు డిప్యూటీ సూపర్డెంట్ వెంకటరత్నం గారు బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ఇందిరా గారు వెటర్నరీ డాక్టర్ కుమారస్వామి గారు చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ తిరుపతి గారు మరియు చైల్డ్ హెల్ప్ లైన్ విభాగం సిబ్బంది ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు అని జిల్లా సంక్షేమ అధికారి మల్లేశ్వరి తెలిపారు తెలిపారు.



# క్షయ వ్యాధి నిర్మూలనలో ల్యాబ్ టెక్నిషియన్‌ల పాత్ర కీలకం

**-జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవిరాథోడ్**

**మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి20,ప్రభాతవార్త:** క్షయ వ్యాధి నిర్మూలనలో ల్యాబ్ టెక్నిషియన్‌ల పాత్ర కీలకమని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవిరాథోడ్ అన్నారు. శుక్రవారం జిల్లా వైద్యశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనుమానిత రోగుల నుండి సరైన విధానంలో స్పూటమ్ నమూనాలు సేకరించడం, భద్రపరుచడం, సమయానికి పరీక్షలు నిర్వహించడం ద్వారా త్వరితగతిన వ్యాధిని గుర్తించి చికిత్స ప్రారంభించవచ్చని పేర్కొన్నారు. ట్యూబర్ క్యూలోసిస్ కార్యక్రమ



అధికారి డాక్టర్ విజయ్ శిక్షణలో భాగంగా స్పూటమ్ సేకరణ పద్ధతులు, స్మియర్ మైక్రోస్కోపి, సీబీ-నాట్ పరీక్షలు, బయోసేఫ్టీ నియమాలు, రికార్డు నిర్వహణపై వివరణాత్మకంగా అవగాహన కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా నూతన ల్యాబ్ టెక్నిషియన్లు క్షయ వ్యాధి నిర్ధారణలో నైపుణ్యాన్ని పెంపొందించుకొని జిల్లాలో క్షయవ్యాధి నియంత్రణకు సమర్ధవంతంగా సేవలు అందించనున్నారని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిప్యూటి మాస్‌మీడియా అధికారి కొప్పు ప్రసాద్, నీలిమ శ్వేత, అశోక్, ల్యాబ్ టెన్నీషియన్‌లు ఇతర ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు.



మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌ను కలసిన కొండ్ర ఎల్లయ్య

**మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి20,ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను సిద్దపేట జిల్లా భూంపల్లి గ్రామంలో దళితరత్న కొండ్ర ఎల్లయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. గతంలో మానుకోటలోని 17వ వార్డు కేటీఆర్ కాలనీలో ఉన్న సమస్యలపై ధరఖాస్తు చేయగా సానుకూలంగా స్పందించిన చైర్మన్ ఈ నెల 22న కేటీఆర్ కాలనీని సందర్శించడానికి వస్తున్నట్లు తెలిపారు. చైర్మన్ పర్యటనలో పార్టీలకు అతీతంగా అన్ని కుల, ప్రజా సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఆయన వెంట అంజిరెడ్డి, యశ్వంత్ కుమార్‌రెడ్డి, సిహెచ్. రాధ, కుక్కల సుధారాణి, కన్ని తదితరులు పాల్గొన్నారు.

## దేశి 2025-26 కోర్సు ప్రారంభం

**మహబూబాబాద్ అగ్రికల్చర్,ఫిబ్రవరి20,ప్రభాతవార్త:**



జిల్లాలోని ఇన్‌పుట్ డీలర్లకు దేశి2025-26 కోర్సును పట్టణంలోని రైతువేధికలో శుక్రవారం జిల్లా వ్యవసాయ అధికారిణి బి.సరిత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఎంపిక చేయబడిన 40మంది అగ్రి ఇన్పుట్ డీలర్లకు 48వారాల పాటు వ్యవసాయ, అనుబంధ రంగాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు. వారంలో ఒకరోజు చొప్పున 40వారాలు శిక్షణ, 8క్షేత్ర సందర్శనలు నిర్వహించబడుతుందని తెలిపారు. ఫైనల్ పరీక్షలు ఉత్తీర్ణులైన వారికి డిప్లమా సర్టిఫికేట్ ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కెవికె మల్యాల శాస్త్రవేత్త బి.దిలీప్ కుమార్, ఏడిఏ శ్రీనివాసరావు, మండల వ్యవసాయ అధికారి తిరుపతిరెడ్డి, టెక్నికల్ ఏవో రాంజీ, నర్సింహారావు, రామచంద్రరావు, ఏఈవోలు, డీలర్లు పాల్గొన్నారు.

## విద్యతోనే ఎదైనా సాద్యం

**గార్ల,ఫిబ్రవరి20,ప్రభాతవార్త:**



విద్యతోనే ఏదైనా సాద్యం చేసుకోవచ్చని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ చాంప్ల అన్నారు. శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో సర్పంచ్ బానోత్ పార్వతిహతిరాం, 5వ వార్డు మెంబర్ తోడేటి శ్రీనివాస్, రిటైర్డ్ హెడ్మాస్టర్ మాలోతు శివ, అప్పయ్యలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే ఎక్కువశాతం విద్యార్థులు పేద విద్యార్థులని, ఈ కళాశాలను ఒక ప్లాట్‌ఫాంగా ఎంచుకొని తమ భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అద్యాపకులు అడపాల ప్రసాద్‌రావు, వేముల రవీందర్, జోగియా, సోమన్న, నాగేశ్వర్‌రావు, సుజాత, శ్రీనివాస్, రమణ, ముత్తయ్య, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యం

**బయ్యారం,ఫిబ్రవరి20,ప్రభాతవార్త:**



పరిసరాలు పరిశుభ్రతతోనే మంచి ఆరోగ్యం లభిస్తుందని జగ్గుతండ సర్పంచ్ బొల్లి జయంతి వెంకటకృష్ణ అన్నారు. శుక్రవారం ఉప సర్పంచ్ గుంజ వీరస్వామితో కలసి స్థానిక బంజార తండాలోని పదొవ వార్డులో పర్యటించారు. అనేక రోజుల నుండి అపరిశుభ్రంగా డ్రైనేజిలో పేరుకపోయిన చెత్తచెదారాన్ని పరిశుభ్రం చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మన ఇంటి పరిసరాలలో పరిశుభ్రత ఉంటేనే ఆరోగ్యంగా ఉండవచ్చున్నారు. అలాగే గ్రామంలో కొంత కాలంగా సోలార్‌లైట్లు వెలుగకపోవడంతో సంబందించిన నిపుణులన పిలిపించి త్వరలో రిపేర్ చేయాలని సూచించారు. వార్డు సభ్యులు రాఘవేంద్ర, యెలుగేటి సునిల్, సాయి, బంజార తండా వాసులు పాల్గొన్నారు.

## వరి,మామిడి,కొబ్బరి పంటలను పరిశీలించిన కేంద్ర వ్యవసాయ బృందం

**బయ్యారం,ఫిబ్రవరి20,ప్రభాతవార్త:**



బయ్యారం మండలంలోని కోటగడ్డ, ధర్మాపురం గ్రామాల్లో రవి, మామిడి, కొబ్బరి పంటలను కేంద్ర వ్యవసాయ శాఖకు చెందిన కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్ర అధికారులు శుక్రవారం పరిశీలించారు. హైద్రాబాద్ ఇంచార్జ్ వెంకటరెడ్డి, హోన్నప్ప గౌడ, ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఉదయశంకర్, అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్‌ల బృందం వరిలో కాండం తొలుచుపురుగు, ఆకుముడత పురుగులను గమనించి వాటి నివారణకు ఎకరాకు కార్టవ్ హైడ్రోక్లోరైడ్ 50ఎస్పి 400గ్రాములు, క్లోరాంటానిప్రోల్ 18.5శాతం ఎస్పి 60మి.లీ పిచికారి చేసుకోవాలని సూచించారు. అలాగే సమగ్ర సస్యరక్షణ పద్ధతులైన లోతుదుక్కులు, కాలి బాటలు, లింగాకర్షక బుట్టలు, నాట్లు వేసే సమయంలో ఆకు కొనలను తుంచి నాటుకోవడం వంటి వాటిని అలవాటు చేసుకోవాలన్నారు. పురుగుమందులు పిచికారి చేసే సమయంలో ప్రతి ఒక్కరు మాస్క్ వేసుకోవాలని, జాగ్రత్తగా పురుగుమందులు వాడాలని సూచించారు. ఈ బృందాన్ని కొత్తపేట వ్యవసాయ విస్తరణ అధికారి నాగరాజు సమన్వయం చేశారు.

## మంత్రి వెంకటరెడ్డిని సన్మానించిన అరుణజ్ఞానేశ్వర్

**మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి20,ప్రభాతవార్త:** మహబూబాబాద్ జిల్లాకు ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శుక్రవారం మహబూబాబాద్ జిల్లా డిసిసి కార్యాలయంలో కొద్దిసేపు నాయకులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా డిసిసి జిల్లా అధ్యక్షులు భూక్య ఉమామురళినాయక్ సమక్షంలో 19వ వార్డు కౌన్సిలర్ చిదిరాల అరుణజ్ఞానేశ్వర్ మంత్రిని శాలువాతో ఘనంగా సత్కరించారు. మానుకోట మున్సిపాలిటిని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంత్రి మానుకోట అభివృద్ధికి తనవంతు కృషిచేస్తానని తెలిపారు. మున్సిపాలిటిని అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకోవాని నా సహకారం ఎల్లపుడు ఉంటుందని అన్నారు. మున్సిపల్ చైర్మన్ జ్యోతిరమేష్, పార్టీ నాయకులు, వార్డు కౌన్సిలర్‌లు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## విద్యార్థులు మంచి మార్గాన్ని ఎంచుకోవాలి

**మహబూబాబాద్ అగ్రికల్చర్,పిబ్రవరి20,ప్రభాతవార్త:**



విద్యార్థులు భవిష్యత్తులో మంచి మార్గాన్ని ఎంచుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ప్రధానోపాద్యాయులు అంకటి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండలంలోని ఈదులపూసపల్లి ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాద్యాయులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు చక్కటి నైపుణ్యంతో ఉపాద్యాయులుగా వ్యవహరించి మంచి బోధనలు చేశారని, ప్రాథమిక పాఠశాలలో బోధన చేయడం వలన భయం, బిడియం భవిష్యత్తులో లేకుండా దైర్యంగా ఉండవచ్చని తెలిపారు. స్వయం పరిపాలన దినోత్సవంలో హెచ్.ఎం గా శాన్వి, ఎంఈఓగా రాఘవేంద్ర, జోష్న విధులు నిర్వహించారు. ఈ సమావేశంలో సోమ గోవర్ధన్, గంట సత్యనారాయణరెడ్డి, కృష్ణవేణి, సుధాకర్, షమీం, వసంత తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ క్యాలెండర్ ఆవిష్కరణ

**మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి20,ప్రభాతవార్త:** తెలంగాణ ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్-2026 క్యాలెండర్‌ను అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మనోహర్ చౌహాన్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు గాడిపల్లి శ్రీహరి, చిర్రగోని ఉదయ్, వీరంటి ముఖేష్, భూక్య నరేందర్, సురేష్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



## గురుకుల ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

### గురుకులాల సమన్వయ కర్త జయశ్రీ

ఇనుగుర్తి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:




202627 విద్యా సంవత్సరానికి గాను వివిధ ప్రభుత్వ గురుకులాల్లో ప్రవేశం కొరకు నిర్వహించు గురుకుల కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ఈనెల 22 ఆదివారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు జరగనుండగా... పరీక్షా కేంద్రంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు గురుకుల కళాశాలల సమన్వయకర్త జి. జయశ్రీ తెలిపారు. వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు కేటాయించిన ఎగ్జామ్ సెంటర్ కి ఉదయం 9:30 గంటలకు అభ్యర్థులు తమకు కేటాయించిన పరీక్ష కేంద్రానికి చేరుకోగలరు. హాల్ టికెట్లను వెబ్సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. గురుకులాల్లో ప్రవేశాల కోసం జిల్లా వ్యాప్తంగా 14 కేంద్రాలలో మొత్తం 5352 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్, బ్లూ లేదా బ్లాక్ బాల్ పాయింట్ పెన్, వాటర్ బాటిల్ మరియు ఎగ్జామ్ పాడ్ వెంట తీసుకురావాలని సూచించారు.

## వెన్నం సోదరులను పరామర్శించిన బాబురావు

ఇనుగుర్తి, ఫిబ్రవరి 20,ప్రభాతవార్త



బిగ్ టీవీ గ్రూప్ చైర్మన్ వెన్నం విజయ్ కాంత్ రెడ్డి, టీపీసీసీ మాజీ కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డిల తండ్రి వెన్నం రాఘవేందర్ రెడ్డి ఇటీవల మరణించగా శుక్రవారం వారి స్వగ్రామం రెడ్యాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాఘవందర్ రెడ్డి చిత్రపటానికి ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన దిశ కమిటీ సభ్యులు గుజ్జునూరి బాబురావు ఘనంగా నివాళులర్పించారు.. అనంతరం వెన్నం సోదరులను మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కోణంతం శ్రీనివాస్ లతో పాటు పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## క్రీడలు హబ్ గా తెలంగాణను మార్చడమే లక్ష్యం

### కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి

ఫిబ్రవరి 20, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

హన్మకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో శుక్రవారం తెలంగాణ క్రీడా సాధికార సంస్థ (ఎస్ ఏ టి జి) అథ్లెటిక్స్ రాష్ట్ర స్థాయి 2వ ఎడిషన్ ముఖ్యమంత్రి కప్2025 ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మరియు కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ స్థాయి నుండి ప్రపంచ స్థాయి వరకు – ఛాంపియన్లను తయారుచేసి గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ సీఎం కప్ పోటీలను నిర్వహిస్తోందని, 2036 ఒలింపిక్స్‌లో పతకాలు సాధించడమే లక్ష్యంగా అట్టడుగు స్థాయి నుండి క్రీడాకారులను గుర్తించడం. క్రీడాకారులు తమ ప్రతిభను చాటి రాష్ట్రానికి పేరు తీసుకురావాలని రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 44 క్రీడా విభాగాల్లో పోటీలు జరుగుతున్నాయి. సుమారు 4.6 లక్షల మంది క్రీడాకారులు నమోదు చేసుకోగా, వారిలో ఎంపికైన 22,000 మంది రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటున్నారు. తెలంగాణను క్రీడల హబ్‌గా మార్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ వేడుకను ప్రతిష్టాత్మకంగా తీసుకుందని అన్నారు.




## కొమ్మాల జాతర ఏర్పాట్లపై సమగ్ర సమీక్ష

### ఫిబ్రవరి 23 నుంచి మార్చి 7 వరకు వైభవంగా

### అన్ని శాఖలకు స్పష్టమైన ఆదేశాలు

గీసుగొండ, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



గీసుగొండ మండలంలోని కొమ్మాల శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం వార్షిక జాతర నిర్వహణపై స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి విస్తృత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఫిబ్రవరి 23 నుంచి మార్చి 7 వరకు జరిగే జాతరకు 7 నుంచి 8 లక్షల మంది భక్తులు హాజరయ్యే అవకాశముండటంతో ప్రతి శాఖ ముందస్తు చర్యలు పూర్తి చేయాలని ఆదేశించారు. దేవస్థాన ఈవో ప్రసాద్, రెవెన్యూ, పోలీసు, ఎండోమెంట్, ఆర్టీసీ, వైద్య ఆరోగ్యం, విద్యుత్, పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బి, ఇరిగేషన్, ఎక్సైజ్, అగ్నిమాపక శాఖల అధికారులతో విడివిడిగా చర్చించి శాఖలవారీగా స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. కొమ్మాల సర్పంచ్ కన్నెబోయిన యమున ప్రవీణ్ యాదవ్ సహా ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఎండోమెంట్ శాఖ ద్వారా సాధారణ దర్శనానికి విస్తృత క్యూ లైన్లు, తాత్కాలిక షెడ్లు, బారికేడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. వీఐపీ, వివిఐపి దర్శనాలకు ప్రత్యేక మార్గాలు వేరు చేసి, ప్రవేశ–నిష్క్రమణ దారులు స్పష్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మహిళలు, వృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని పేర్కొన్నారు. పోలీసు శాఖ ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసి ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ స్థలాల పర్యవేక్షణ, సీసీ కెమెరాల మానిటరింగ్ చేపట్టాలని ఆదేశించారు. అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిరంతర పహారా ఉండాలని స్పష్టం చేశారు. ఎక్సైజ్ శాఖ జాతర సమయంలో అక్రమ మద్యం విక్రయాలు, గుడుంబా కార్యకలాపాలను కఠినంగా అణచివేయాలని సూచించారు. నిరంతర తనిఖీలు నిర్వహించి శాంతిభద్రతలు కాపాడాలని ఆదేశించారు. రెవెన్యూ శాఖ స్టాళ్ల కేటాయింపు, పార్కింగ్ స్థలాల గుర్తింపు, తాత్కాలిక మార్కెట్ ప్రాంతాల నిర్ణయం వంటి అంశాలు సమర్థంగా అమలు చేయాలని సూచించారు. పంచాయతీరాజ్ శాఖ పారిశుధ్య పనులను బలోపేతం చేసి తాత్కాలిక మరుగుదొడ్లు, చెత్త సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆర్టీసీ అధికారులు భక్తుల రాకపోకలకు అనుగుణంగా ప్రత్యేక బస్సులు నడపాలని, పీక్ రోజుల్లో అదనపు సర్వీసులు అందించాలని సూచించారు. వైద్య ఆరోగ్య శాఖ 24 గంటల వైద్య శిబిరాలు, అంబులెన్స్ సేవలు సిద్ధంగా ఉంచి తాగునీటి నాణ్యత, ఆహార భద్రతపై ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. విద్యుత్ శాఖ నిరంతర సరఫరా కోసం ప్రత్యామ్నాయ ట్రాన్స్‌ఫార్మర్లు సిద్ధంగా ఉంచి రాత్రివేళల్లో సమృద్ధిగా లైటింగ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆర్‌అండ్‌బి శాఖ ప్రధాన రహదారుల మరమ్మతులు పూర్తి చేసి రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలని సూచించారు. అగ్నిమాపక శాఖపై కూడా ప్రత్యేక సమీక్ష నిర్వహించి జాతర ప్రాంగణంలో ఫైర్ టెండర్లు సిద్ధంగా ఉంచాలని, ప్రధాన ప్రాంతాల్లో ఫైర్ ఎక్స్టింగ్విషర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తాత్కాలిక షెడ్లు, వంటశాలలు, గ్యాస్ సిలిండర్ల వినియోగంపై కఠిన తనిఖీలు చేపట్టాలని, అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందన కోసం ప్రత్యేక బృందాలు సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తే కొమ్మాల జాతర రాష్ట్రస్థాయిలో ఆదర్శంగా నిలుస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. భక్తుల విశ్వాసాన్ని నిలబెట్టేలా ప్రతి ఏర్పాటూ పక్కాగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు.

## పలు వివాహా వేడుకల్లో పాల్గొని తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పోరేషన్ చైర్మన్,జంగా. రాఘవరెడ్డి

కాజిపేట్ ఫిబ్రవరి20(ప్రభాత వార్త)

కాజీపేట, పారడైస్ ఫంక్షన్ హాల్ లో నంచర్ల రవీంద్రాచారి,రమాదేవికుమార్తె కీర్తి,వరుణ్ కుమార్ చారి వివాహంలో పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపి, ఆశీర్వదించి, అనంతరం మడికొండ, శ్రీ రాజ రాజేశ్వరీ గార్డెన్స్ లో నార్లగిరి రవి,శ్యామల కుమార్తె స్పందన,హేమంత్ వివాహంలో పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపి, ఆశీర్వదించిన తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్,జంగా.రాఘవరెడ్డి,ఈ కార్యక్రమంలో స్థానికార్యకర్తలు,నాయకులు,బంధుమిత్రులు,తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరు వార్త

## విద్యార్థులకు ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిఫ్‌లు మంజూరు

నెల్లికుదురు,ఫిబ్రవరి 20, ప్రభాతవార్త



మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన 9,10వ తరగతి చదువుతున్న 91మంది బిసి విద్యార్దులకు ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిఫ్‌లు ఒక్కొరికి రూ.4వేల చొప్పున మంజూరైనట్లు స్దానిక ఎంఈఓ రాందాస్ తెలపారు.శుక్రవారం ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్దులకు ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిఫ్‌లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ...ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిఫ్‌లు మండలంలోని ప్రభుత్వ,జిల్లా పరిషత్,మోడల్ స్కూల్,ఉన్నత పాఠశాలల్లో విద్యనభ్యసించే విద్యార్దులకు మంజూరి కాగ,విద్యార్దుల వ్యక్తిగత బ్యాంక్ ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు.తల్లితండ్రులు తమతమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి,ప్రభుత్వ కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి

నెల్లికుదురు,ఫిబ్రవరి 20, ప్రభాతవార్త



మండలంలోని మునిగలవీడు గ్రామాన్ని పరిసరాలు పరిశుభ్రత, పారిశుద్ధ్యం, వీదిలైట్లు వంటి మౌళిక సదుపాయాలను ఏర్పాటు చేస్తూ గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తున్నట్లు గ్రామ సర్పంచ్ బొల్లికొండ చైతన్యనాగరాజు తెలిపారు.శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రాహాభివృద్ధి,బాల్య వివాహలపై నిర్వహించిన సమీక్షా సమవేశంలో మాట్లాడుతూ....ప్రజల అసరాలకోసం వీదిలైట్లు, మంచినీరు. పరిశుభ్రత ముఖ్యమైనవిగా బావిస్తున్నామన్నారు.గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వార ప్రజలకు పనికల్పించి వారి జీవనోపాధి అభివృద్ది చెందేలా ఉండాలన్నారు.18సంవత్సరాలు నిండిన తరువాతనే వివాహాలు చేయాలని,ప్రతి ఒక్కరు బాల్య వివాహాలను అరికట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి కళ మగ్య,ఉప సర్పంచ్ కొమ్మనబొయిన మల్లయ్య,వార్డు సభ్యులు తుప్పతూరి నర్మధ,ఐత వెంకటలక్ష్మి,బొజ్జ రేణుక,గిరిగాని ప్రవీణ్,నల్లాని పాపారావు,మాడుగుల మదులతోపాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పథకాన్ని కొనసాగించాలి

### వ్యవసాయ కార్మిక సంఘం

నెల్లికుదురు,ఫిబ్రవరి 20, ప్రభాతవార్త



కేంద్రంలో మోడీ ప్రభుత్వం నూతనంగా తీసుకొస్తున్న జిరాంజీ చట్టాన్ని రద్దుపర్చి,ఉపాధిహామీ పథకాన్ని యదావిధిగా కొనసాగించాలని వ్యవసాయ కార్మీకసంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఇసంపెల్లి సైదులు డిమాండ్ చేశారు.శుక్రవారం మండలంలోని మునిగలవీడు గ్రామంలోని నిర్వహించిన గ్రామసభలో పాల్గొని,ఉపాధిహామీ పథకాన్ని కొనసాగించాలని సిఫారస్ చేస్తు గ్రామ సర్పంచ్ బొల్లికొండ చైతన్యనాగరాజుకు వినతిపత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ...ఉపాధిహామీ పథకాన్ని కొనసాగించడమే కాకుండా రోజువారి ఉపాధి కూలీలకు రోజుకొక్కంటికి రూ.6వందలు చెల్లించేలా చట్టం చేయాలన్నారు. వ్యవసాయ కార్మీకసంఘం సభ్యులు ఎండి యాకుబ్,వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన నాగులమ్మ జాతర

**గంగారం ఫిబ్రవరి 20,ప్రభాతవార్త**

గిరిజన సంప్రదాయాల ప్రకారం నాగులమ్మ జాతర అంగరంగ వైభావంగా పూజరులు నిర్వహించారు ఈ సందర్బంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు, పగిడిద్దరాజ భార్య నాగులమ్మ జాతర గంగారం మండలం మర్రిగూడెం లో ఉన్న గుడిని అలంకరించి 3రోజు లు కనుల పండుగగా జరిపించారు 3వ,రోజు మొక్కులు చెల్లించుకుని సువర్ణపాక వంశీయులు ఆ ఇంటి ఆడపడుచులను బంధువులను పిలుచుకొని పండుగను అంగరంగ వైభావంగా నిర్వహించారు దీనితో మర్రిగూడెం లో పండుగ వాతావరణం నెలకొంది,ఈ కార్యక్రమం లో సువర్ణపాక వంశీయులు,మాజీ



ఎంపిపి సువర్ణపాక సరోజన జగ్గారావు, పాపారావు, వెంకటరత్నం, ఆదినారాయణ కన్నయ్య, లక్షి ్మనర్సు,సంబరాజు, నరేష్, మహేష్, శరత్ తదితరులు పాల్గొన్నారు

## పలు అభివృద్ధి పనులకు భూమి పూజ ప్రారంభించిన ఎమ్మెల్యే,ే

**కాజీపేట్ ఫిబ్రవరి20(ప్రభాతవార్త)**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 45వ డివిజన్ పరిధిలోని తరాలపల్లి గ్రామంలో పోచమ్మతల్లి ఆలయ పునర్నిర్మాణం భూమి పూజ, ముదిరాజ్ సంఘ భవన నిర్మాణానికి సంబంధించి భూమి పూజ కార్యక్రమాలు ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై పూజాది కార్యక్రమాలు నిర్వహించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి, కేఆర్.నాగరాజు, అనంతరం కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాభివృద్ధి, ఆధ్యాత్మిక క్షేత్రాల అభివృద్ధి, సామాజిక వర్గాల కోసం సమూహ భవనాల నిర్మాణం ఎంతో అవసరమని,పేర్కొన్నారు.గ్రామాభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఎమ్మెల్యే, పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మంటలు ఆర్పిన పోలీస్, ఫైర్ సిబ్బంది

**కాజీపేట్ ఫిబ్రవరి20(ప్రభాత వార్త)**



మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న దుర్గభాయ్ దేశముఖ్ మహిళా ప్రాంగాణం నందు చెట్లు అగ్ని ప్రమాదం జరిగిందని సమాచారం రాగ వెంటనే మడికొండ పోలీస్ ఇన్స్పెక్టర్,పుల్యాల.కిషన్ అతని సిబ్బందితో కలిసి వెళ్లి చిన్న చిన్న కొమ్మలతో మంటలు ఆర్పుటకు ప్రయత్నించినా ఎంతసేపటికి మంటలు ఆరాకపోవడంతో వెంటనే ఈ విషయాన్ని ఫైర్ స్టేషన్ హన్మకొండ వారికి సమాచారం ఇవ్వడం తో వారు వచ్చి ఫైర్ టెండర్ ఉపయోగించి మంటలు ఆర్పినారు. ప్రమాద సమయంలో మహిళా ప్రాంగాణం నందు సుమారు 100 మంది నర్సు ట్రైనింగ్ ఉన్న అమ్మాయిలు ఉన్నారు. మహిళా ప్రాంగాణం వెనకాల టిజిఎస్.డబ్ల్యూఆర్.జెసి మడికొండ గర్ల్స్ కాలేజీ ఉంది. ఏదైనా అనుకోని ఉపద్రవం కలిగితే చాలా ఇబ్బంది అయ్యేదని సమయానికి పోలీస్ వారు స్పందించి ఆస్తి నష్టం, ప్రాణ నష్టం కాకుండా కాపాడిన పోలీస్, ఫైర్ సిబ్బందికి ఉన్నతధికారులు, స్థానిక ప్రజలు అభినందనలు తెలిపారు.

## రోడ్లపై సంచరించే జంతువుల నియంత్రణకు సమగ్ర చర్యలు

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**

:జిల్లాలో రోడ్లపై సంచరించి ప్రజలకు ప్రమాదకరంగా మారుతున్న ఆవులు, కుక్కలు , ఇతర జంతువుల నియంత్రణకు సమగ్ర చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీల పరిధిలో వీధుల్లో తిరుగుతున్న జంతువులను ప్రత్యేకంగా గుర్తించి, వాటిని నిర్దిష్ట షెల్టర్లకు తరలించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఇందుకోసం అవసరమైన షెల్టర్లను ఏర్పాటు చేసి, జంతువులకు సురక్షి త వాతావరణం కల్పించాలని పేర్కొన్నారు.అదే విధంగా, వీధుల్లో సంచరించే జంతువులకు స్టెరిలైజేషన్ (నిర్జనీకరణ) కార్యక్రమాలు చేపట్టి వాటి సంఖ్యను నియంత్రించాలన్నారు. జంతువుల సంచారం కారణంగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు, ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులను నివారించేందుకు ముందస్తు చర్యలు తీసుకోవడం అత్యవసరమని స్పష్టం చేశారు.జిల్లాలోని స్థానిక సంస్థలు, వెటర్నరీ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి జంతువుల నియంత్రణకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజల భద్రత, జంతువుల సంరక్షణ రెండింటినీ దృష్టిలో ఉంచుకుని సమగ్ర చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ సమావేశంలో వెటర్నరీ శాఖ అధికారులు, సంబంధిత విభాగాల అధికారులు, స్థానిక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మెడికవర్ హాస్పిటల్ లో 'అడ్వాన్స్డ్ పెయిన్ మేనేజ్‌మెంట్ క్లినిక్' ప్రారంభం

**ప్రభాతవార్త సుబేదారి:**



మెడికవర్ హాస్పిటల్ వరంగల్ దీర్ఘకాలిక నొప్పులతో బాధపడుతున్న రోగులకు ప్రత్యేక చికిత్స అందించేందుకు"అడ్వాన్స్డ్ పెయిన్ మేనేజ్‌మెంట్ క్లినిక్"ను ప్రారంభించారు. ఈ క్లినిక్‌లో వెన్నునొప్పి, నరాల నొప్పి, మోకాళ్ల నొప్పి మరియు క్యాన్సర్‌కు సంబంధించిన నొప్పులతో బాధపడుతున్న వారికి ప్రత్యేక వైద్య సేవలు అందించబడతాయి.ఈ క్లినిక్‌కు స్పెషలిస్ట్ పెయిన్ ఫిజిషియన్ డా. వాసు ప్రకాష్ మరియు కన్సల్టెంట్ క్రిటికల్ కేర్ వైద్యులు డా. దీపక్ నాయకత్వం వహిస్తున్నారు. వారు ప్రతి రోగిని సమగ్రంగా పరిశీలించి, వారి పరిస్థితికి అనుగుణంగా వ్యక్తిగతీకరించిన చికిత్స ప్రణాళికను రూపొందిస్తారు. అవసరమైతే సంబంధిత స్పెషాలిటీ విభాగాల సహకారంతో చికిత్స అందించబడుతుంది.ఈ క్లినిక్‌లో తీవ్రమైన వెన్నునొప్పి, చేతులు లేదా కాళ్లకు వ్యాపించే నరాల నొప్పి, వెన్నెముక సమస్యల వల్ల కలిగే మొద్దుబారడం లేదా బలహీనత, దీర్ఘకాలిక మోకాళ్ల నొప్పి మరియు క్యాన్సర్‌కు సంబంధించిన నొప్పులకు చికిత్స అందించబడుతుంది. అదనంగా, క్యాన్సర్ నొప్పితో బాధపడుతున్న రోగుల సౌకర్యం మరియు జీవన ప్రమాణాన్ని మెరుగుపరచడానికి పెయిన్ మరియు ప్యాలియేటివ్ మెడిసిన్ సేవలు కూడా అందుబాటులో ఉంటాయి.శస్త్రచికిత్సకు అనుకూలం కాని రోగులు, శస్త్రచికిత్స చేయించుకోవాలనుకోని వారు, ఇప్పటికే శస్త్రచికిత్స చేసినప్పటికీ నొప్పి కొనసాగుతున్న వారు మరియు క్యాన్సర్ నొప్పికి సహాయక చికిత్స అవసరమైన రోగులకు ఈ సేవలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి.ఈ క్లినిక్‌లో అడ్వాన్స్డ్ నాన్‌సర్జికల్ మరియు మినిమల్లీ ఇన్వేసివ్ విధానాలు, ముఖ్యంగా రేడియోఫ్రీక్వెన్సీ అబ్లేషన్ వంటి ఆధునిక చికిత్సలు, సమగ్ర పెయిన్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా అందించబడతాయి.

## చేనేత కళాకారులకు ప్రతిష్టాత్మక అవార్డు అవకాశం

**యాదాద్రిభువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

చేనేత రంగంలో విశిష్ట ప్రతిభ కనబరిచిన కళాకారులను గుర్తించి ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే కొండా లక్ష ్మణ్ బాపూజీ అవార్డు-2026 కోసం అర్హులైన చేనేత కళాకారుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా చేనేత , జౌళి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎ. శ్రీనివాసరావు తెలిపారు.ప్రతి సంవత్సరం ఆగస్టు 7న నిర్వహించే జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఈ అవార్డులను రాష్ట్ర ప్రభుత్వం ప్రదానం చేస్తుందని పేర్కొన్నారు. సంప్రదాయ చేనేత కళను పరిరక్షి స్తూ, నూతన డిజైన్లను సృష్టిస్తున్న కళాకారులకు ఈ అవార్డు ఒక గుర్తింపుగా నిలుస్తుందని వివరించారు.నేత విభాగంలో దరఖాస్తు చేసుకునే కళాకారులు డిసెంబర్ 31, 2025 నాటికి 30 సంవత్సరాలు పూర్తి చేసి ఉండాలి.




## రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలలో పి.ఆశ్రిత,



**కాజీపేట్ ఫిబ్రవరి20(ప్రభాత వార్త)**

రహమత్ నగర్ మేధా స్కూల్ విద్యార్థిని,పి.ఆశ్రిత, రాష్ట్రస్థాయి అబాకస్ పరీక్షలో పాల్గొని కేవలం 2 నిమిషాల్లో 50 ప్రశ్నలను విజయవంతంగా పరిష్కరించి విశిష్ట ప్రతిభను ప్రదర్శించింది. ఈ అసాధారణ ప్రతిభకు గాను ఆమెకు జీనియస్ అవార్డు అందజేశారు. ఆమె సాధన, కష్టపడి చేసిన అభ్యాసం, గణిత నైపుణ్యం పాఠశాలకూ,ఉపాధ్యాయులకూ గర్వకారణంగా నిలిచాయి. ఈ సందర్భంగా చైర్మన్ ప్రిన్సిపల్, డాక్టర్, వి.మధుకర్ రెడ్డి అభినందించారు.

## తురక కాశ కార్మికుల అభ్యున్నతికి ప్రత్యేక పథకం

**ఆత్మకూర్ ప్రభాతవార్త ఫిబ్రవరి 20:**



తెలంగాణ తురక కాశ సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ వలి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తురక కాశ బండ కొట్టే కార్మికులు అత్యంత వెనుకబడిన వర్గంగా గుర్తించి మైనార్టీ శాఖ బడ్జెట్‌లో ప్రత్యేక సంక్షేమ పథకాన్ని ఏర్పాటు చేయడం ప్రశంసనీయమని అన్నారు.ఈ పథకం ద్వారా కార్మికుల ఆర్థిక స్థితి మెరుగుపడటంతో పాటు వారి జీవనోపాధికి అవసరమైన పనిముట్లు, జనరేటర్లు మంజూరు చేయడం ద్వారా ఉపాధి అవకాశాలు విస్తరిస్తాయని తెలిపారు. రాష్ట్రంలో లక్షలాది మంది తురక కాశ కార్మికులకు ఇది బలమైన మద్దతుగా నిలుస్తుందని హర్షం వ్యక్తం చేశారు.

## అగ్రికల్చర్ ఇన్నోవేషన్ అవార్డు అందుకున్న ముల్కనూర్ సొసైటీ అధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి

**భీమదేవరపల్లి: ఫిబ్రవరి 20(ప్రభాతవార్త)**

వ్యవసాయ రంగంలో విశేష కృషి చేస్తున్న ముల్కనూర్ సహకార సంఘం అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డిని అంతర్జాతీయ గౌరవం దక్కింది. గ్లోబల్ అడ్వైజరీ కౌన్సిల్ ఆధ్వర్యంలో ముంబైలోని హోటల్ తాజ్ ల్యాండ్స్ ఎండ్‌లో నిర్వహించిన అగ్రికల్చర్ ఇన్నోవేషన్ కాంగ్రెస్ అవార్డ్స 2026 వేడుకలో ముల్కనూర్ సొసైటీ అధ్యక్షుడు ప్రవీణ్ రెడ్డికి ఈ పురస్కారాన్ని అందజేశారు. వ్యవసాయ రంగంలో నూతన ఆవిష్కరణలు, సాంకేతికతను జోడించి సుస్థిర సాగు పద్ధతులను ప్రోత్సహిస్తున్నందుకు గాను పార్థా ప్రతీమ్ దాస్ చీఫ్ కన్సల్టెంట్, పి.జి.ఐ అసోసియేట్స్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. సమావేశంలో వక్తలు మాట్లాడుతూ డ్రోన్లు,ఎల్ వో టి సెన్సార్లు, జీపీస్ ఆధారిత ఖచ్చితమైన వ్యవసాయం ద్వారా ఎరువులు, నీటి వినియోగాన్ని క్రమబద్ధీకరించడం. కృత్రిమ మేధ ,వాతావరణ మార్పులు, చీడపీడల రాకను ముందే అంచనా వేసే సాంకేతికతను రైతులకు అందుబాటులోకి తీసుకురావడం , రసాయనాల వాడకం తగ్గించి, సేంద్రియ, ప్రకృతి వ్యవసాయం ద్వారా భూసారాన్ని కాపాడటం. బిందు సేద్యం , సూక్ష ్మ సేద్యం ద్వారా నీటి వృథాను అరికట్టేలా రైతులను చైతన్యపరచడం. సాగు ఖర్చులు తగ్గించి, అధిక దిగుబడి పెంచడం ద్వారా రైతులకు లాభదాయకమైన పద్ధతులను అవలంభిస్తున్నారని సూచించారు.



## విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషిచేయాలి

### -జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

మహబూబాబాద్ ప్రతినిధి,(ప్రభాతవార్త):



రాబోయే పదోవ తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. శుక్రవారం స్థానిక బాలుర మైనార్టీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, కురవి మండలకేంద్రంలోని బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టడీఅవర్‌లో జరుగుతున్న కంప్యూటర్, తరగతులను స్వయంగా పరిశీలించారు. విద్యార్థులు పదోవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. నాణ్యమైన డైట్ మెనూ అందించాలని, పిల్లలు ఆరోగ్యంగా ఉంటే స్టడీలో దృష్టి పెడుతారని అందుకు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని, పిల్లలకు షెడ్యూల్ ప్రకారం ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, తరగతి గదులు, వంటగది, మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉండేవిధంగా చూడాలన్నారు. పిల్లలకు నూతన డిజిటల్ తరగతులు అర్థమయ్యే విధంగా బోధించాలన్నారు. పిల్లలకు అందించే భోజనంలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆదేశించారు. కలెక్టర్ వెంట వార్డెన్‌లు, ప్రిన్సిపల్స్ ఉన్నారు.

## దేంజర్ జోన్ ఇండ్లను త్వరగా సేకరించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కు

### తాడిచర్ల సర్పంచ్, ఉప సర్పంచ్ వినతి

మల్హర్ రావు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త



మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలోని దేంజర్ జోన్ పరిధిలో గల ఇండ్లను త్వరగా సేకరించి ప్రజలను సురక్షి త ప్రాంతానికి తరలించి నష్టపరిహారం అంద చేయవలసిందిగా కోరుతూ శుక్రవారం గ్రామ సర్పంచ్ బండి స్వామి, ఉప సర్పంచ్ బొబ్బిలి రాజు గౌడ్ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను కలిసి వినతి పత్రం అందజేశారు. జిల్లా కేంద్రంలో కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన వారు శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం గ్రామ అభివృద్ధికి సహకరించాలని మరియు ప్రస్తుతం దేంజర్ జోన్ లో జరుగుతున్న సర్వే ను త్వరితగతన పూర్తి చేసి దేంజర్ జోన్ లో నివాసం ఉంటున్న ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలని కలెక్టర్ ను కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ దేంజర్ జోన్ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని సమస్య తీవ్రతను ప్రభుత్వానికి మరియు ఉన్నత అధికారులకు నివేదిస్తానని హామీ ఇచ్చారు.

## కేయూ మహిళ చెస్ జట్టు ఎంపిక

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త :



విశాఖపట్నంలోని గీతం యూనివర్సిటీలో ఈనెల21 నుంచి 23 వరకు జరగనున్న ఆల్ ఇండియా ఇంటర్ యూని వర్సిటీ మహిళల చెస్ టోర్నమెంట్ కోసం కాకతీయ విశ్వవిద్యాలయ జట్టును ఎంపిక చేసినట్లు విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఆచార్య వై. వెంకయ్య శుక్రవారం ప్రకటించారు.

# అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారుల ప్రాణాలకు ముప్పు..!

### నాణ్యత లేని పనులతో వెక్కిరిస్తున్న నీతి ఆయోగ్ నిధులు

### అస్తవ్యస్తంగా నేల.. ఆందోళనలో తల్లిదండ్రులు...

### అసంపూర్తిగా అంగన్వాడీ పనులు..

### అటకెక్కిన నీతి ఆయోగ్ నిధులు...!?

### నిధులున్నా.. నిరుపయోగం...?

పలిమెల, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త



మండలంలోని దమ్మూర్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం చిన్నారుల పాలిట ప్రమాదకరంగా మారింది. భవనం లోపల ఫ్లోర్ టైల్స్ పగిలి, ముక్కలై ఉండటంతో పసిపిల్లలు ఎప్పుడు ఎక్కడ గాయపడతారో అన్న ఆందోళన నెలకొంది. నిత్యం పదుల సంఖ్యలో చిన్న



పిల్లలు గడిపే ఈ కేంద్రంలో కనీస భద్రత కరువైందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అస్తవ్యస్తంగా నేల..ఆందోళనలో తల్లిదండ్రులు..**

ప్రభుత్వం చిన్నారుల పోషణ కోసం, గర్భిణీలు, బాలింతల ఆరోగ్యం కోసం అంగన్వాడీ కేంద్రాలను ఏర్పాటు చేస్తుంటే, క్షేత్రస్థాయిలో ఎవరి నిరక్ష్య వల్ల ఆశయం నీరుగారుతోందో తెలియని పరిస్థితి. దమ్మూర్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రమే ఇందుకు నిదర్శనం. గత కొంతకాలంగా ఈ కేంద్రంలో జరుగుతున్న మరమ్మత్తు పనులు అసంపూర్తిగా నిలిచిపోవడంతో చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భవనం ప్రధాన ద్వారం వద్ద మరియు గదుల లోపల నేల పూర్తిగా పాడైపోయింది. పగిలిన టైల్స్ పదునుగా మారి పిల్లల కాళ్లకు తగిలేలా ఉన్నాయి. సరైన ఫర్నిచర్, ఆట వస్తువులు ఉన్నప్పటికీ, నేల సరిగా లేకపోవడంతో పిల్లలను మ్యాట్లపై కూర్చోబెట్టడం కూడా కష్టంగా మారింది.

**నిధులున్నా..నిరుపయోగం**

వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రభుత్వం నీతి ఆయోగ్ నిధులను భారీగా కేటాయించింది. ఇందులో భాగంగానే దమ్మూర్‌కు 2.50 లక్షల రూపాయలు దమ్మూర్ అంగన్వాడీ కేంద్రం ఆధునీకరణకు నిధులు మంజూరయ్యాయి. అయితే, పనులు దక్కించుకున్న గుత్తేదారు మాత్రం అరకొర పనులు చేసి, మధ్యలోనే వదిలేశారు. నిధులు అందుబాటులో ఉన్నప్పటికీ, పనులు పూర్తి చేయడంలో చూపుతున్న నిరక్ష్య పై స్థానికులు మండిపడుతున్నారు.

**అధికారుల పర్యవేక్షణ కరువు..**

పనులు ఎందుకు ఆగిపోయాయో అడిగే నాథుడే కరువయ్యారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షి ంచకపోవడం



వల్లే పనులు నిలిచిపోయాయని. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, వెంటనే అసంపూర్తిగా ఉన్న అంగన్వాడీ పనులను పూర్తి చేయించి, చిన్నారులకు సురక్షి తమైన వాతావరణం కల్పించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## ఎ.ఐ. యుగంలో ఏకాగ్రతకు ప్రతీకగా శతావధానం

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :

కాకతీయ విశ్వవిద్యాలయం వేదిక ఎ.ఐ. యుగంలో ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, సాహిత్య పాండిత్యాలకు ప్రతీకగా నిలిచే అవధాన ప్రక్రియకు కాకతీయ విశ్వవిద్యాలయం వేదిక కానుందని పాలక మండలి సభ్యులు, తెలుగు విభాగ పాఠ్య ప్రణాళిక అధ్యక్షులు డా. చిర్రా రాజు తెలిపారు. విశ్వవిద్యాలయ అతిథి గృహంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలిపారు. కాకతీయ విశ్వవిద్యాలయ తెలుగు విభాగం, వరంగల్ కాకతీయ పద్య కవితా వేదిక సంయుక్త ఆధ్వర్యంలో, విశ్వవిద్యాలయ స్వర్ణోత్సవ సంవత్సరాన్ని పురస్కరించుకొని ఈనెల22, 23, 24 తేదీలలో విశ్వవిద్యాలయ సెనెట్ హాల్‌లో "శతావధానం" మహోత్సవం ఘనంగా నిర్వహించబడనుంది. ఈనెల22న జరిగే ప్రారంభ సభకు తెలంగాణ రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖామాత్యులు కొండా సురేఖ ముఖ్యఅతిథిగా హాజరవుతారు. విశిష్ట అతిథిగా వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.ప్రతాప్ రెడ్డి పాల్గొంటారు. అతిథులుగా శాసన మండలి సభ్యులు పింగళి శ్రీపాల్‌రెడ్డి, హన్మకొండ ఎమ్మెల్యే నాయని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట శాసన సభ్యులు కే.ఆర్. నాగరాజు, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం తదితరులు పాల్గొనున్నారు. అవధాన విద్యా వికాస్ పరిషత్ అధ్యక్షులు మరుమాముల దత్తాత్రేయ శర్మ, చేపూరి శ్రీరామ్ విభాగాధిపతి డా. మామిడి లింగయ్య, క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య టి.మనోహర్ మాట్లాడారు. గిరిజా మనోహర్‌బాబు, గట్టు మహేష్ బాబు, ఆచార్య మామిడాల ఇస్తారి, నరుమంచి అనంత కృష్ణ తదితరులు కార్యక్రమానికి హాజరవుతారని తెలిపారు. ఈ పత్రికా సమావేశంలో విభాగ అధ్యాపకులు డా. కర్రె సదాశివ, అక్కెర కరుణా సాగర్, జీడికంటి శ్రీనివాస మూర్తి, వెలుగు ప్రభాకర్, గొట్టి ముక్కుల గోపాలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ముగింపు

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :



విశ్వవిద్యాలయ మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం క్యాతంపల్లి గ్రామంలో నిర్వహించిన 7రోజుల ప్రత్యేక శిబిరం ముగిసింది. ఈ సందర్భంగా వాలంటీర్లు గ్రామంలో నిర్వహించిన సర్వే నివేదికను గ్రామ అధికారులకు సమర్పించారు. ప్రభుత్వ పథకాలు గ్రామప్రజలకు ఎంతవరకు అందుతున్నాయి, వారు పొందుతున్న పథకాలు ఏమిటి, ఇంకా ఎదుర్కొంటున్న సమస్యలు ఏమిటి అనే అంశాలపై సమగ్ర నివేదిక అందజేశారు. గ్రామాభివృద్ధికి అవసరమైన సూచనలు కూడా చేశారు. ముగింపు కార్యక్రమానికి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. కె.కవిత అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉపసర్పంచ్ కె.శిరీష మాట్లాడుతూ, శిబిరంకోసం మా గ్రామాన్ని ఎంపిక చేయడం ఆనందకరం. వాలంటీర్లు గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు మేలుచేసారు. వారి సేవా తపన ప్రశంసనీయం అని అభినందించారు. గౌరవ అతిథిగా యూపీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. రమేష్ మాట్లాడుతూ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు క్రమశిక్షణతో, సామాజిక బాధ్యతతో, గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడంలో ఎంతో కష్టపడి సేవలందించారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామకార్యదర్శి సుప్రియా, విప్లవ్‌రెడ్డి, వార్డు సభ్యులు కె.రమేష్, కుమార్ తదితరులు హాజరయ్యారు.

## టీజీ ఎడ్‌సెట్ -2026 నోటిఫికేషన్ విడుదల

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :

2026-27 విద్యాసంవత్సరానికి బీఈడీ కోర్సుల్లో ప్రవేశాల కోసం టీజీ ఎడ్‌సెట్ ఆన్లైన్ కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సీబీటీ) టీజీ ఎడ్‌సెట్-2026" నోటిఫికేషన్ విడుదలయిందని కాకతీయ యూనివర్సిటీ ఆచార్యులు ఎడ్‌సెట్ కన్వీనర్ ఆచార్య బి.వెంకట్రామరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.